నవతెలంగాణ 1
సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట
ఆదివారం 19 మార్చి 2023

చినుకు పడితే.. కరెంట్ కట్

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని హద్నూర్, మెటల్‌కుంట, న్యాల్‌కల్ విద్యుత్ సబ్ స్టేషన్ పరిది లోని ముంగి, రేజింతల్, మిర్జాపూర్ (బి), చాల్కి, అత్నూర్, గంగావార్, గుంజేటి గ్రామాల్లో చినుకు పడితే కరెంట్ సరఫరా నిలిచిపోతున్నదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడు కరెంటు వస్తుందో.. పోతుందో తెలియని పరిస్థితి ఉన్నదని విద్యుత్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ సరఫరాలో సమస్యల్లేకుండా చూడాలని ఉన్నతాధికారులను మండల ప్రజలు కోరుతున్నారు.



మంగంపేట రామాలయం చైర్మన్ గా గణేష్ ఎన్నిక

నవతెలంగాణ-జిన్నారం

మండలంలోని మంగంపేట రామాలయ నూతన కమిటీ చైర్మన్ గా పంబలా గణేష్ ముదిరాజ్ ఎన్నికయ్యారు. ఈ మేరకు నూతన కమిటీ నియామకం జరిగింది. వైస్ చైర్మన్‌గా మన్నే మహేందర్, ప్రధాన కార్యదర్శిగా మన్నే రామ్మూర్తి ,కోశాధికారిగా వంజరి సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులుగా ఆకుల ఆంజనేయులు, కట్ట రాజు, కుమ్మరి బాలరాజు, మాచబోయినా శ్రీకాంత్,చింతల చేర్వు బిక్షపతి, కుమ్మరి రాములు, ఎగుల నర్సింలు ఎన్నికయ్యారు. నూతన కమిటీ ప్రతినిధులు గ్రామస్తులకు స్థానిక ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.



ఆడబిడ్డ పెండ్లికి పుస్తెమెట్టెలు అందజేత

నవతెలంగాణ-జిన్నారం

మండలంలోని శివనగర్ గ్రామానికి చెందిన యాదగిరి కూతురు వివాహానికి పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ శనివారం పుస్తె మెట్టలు సాయంగా అందించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో రాచమల్ల శ్రీకాంత్, నిరుడు నర్సింలు,మహేష్, లక్ష్మణ్ చాకలి సాయి ,గుడిసెల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు



పద్మనాభునిపల్లిలో అంబలి కార్యక్రమం ప్రారంభం

నవతెలంగాణ-దుబ్బాక రూరల్

మానవుడి ఆహారపు అలవాట్లలో రోజువారీగా అంబలిని తీసుకోవాలని, అంబలి ద్వారా విద్యార్థులకు ఎన్నో పోషకాలు అందుతాయని పద్మనాభునిపల్లి సర్పంచ్ కండ్లకొయ్య పర్శరా ములు అన్నారు. శనివారం దుబ్బాక మండలం పద్మ నాభునిపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యా ర్థులకు అంబలి కార్యక్రమాన్ని సర్పంచ్ కండ్లకొయ్య పర్శారాములు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జానకీరామ్, పాఠశాల సిబ్బందితో కలిసి ప్రారంభి ంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాఠశాల ప్రధానో పాధ్యాయులు చొరవతో పాఠశాలలో అంబలి కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. అంబలిలో ఎన్నో పోష కాలు ఉన్నాయని, వాటితో పిల్లలకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. పిల్లల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకుని పాఠశాలకు అంబలి వితరణ చేసిన శ్రీ సద్గుం ప మధుసుధన సాయి గారికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, గ్రామ సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల సిబ్బంది విద్యులత, అనురాధ, సుజాత, శ్యామల, సుమలత, సంజీవ్ రెడ్డి, బలరాజ్, విజయ్ కుమార్ తదితరులు ఉన్నారు

గురుకుల పాఠశాల ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోవాలి

నవతెలంగాణ-మెదక్‌డెస్క్

తెలంగాణ రాష్ట్రంలోని అన్ని గురుకుల పాఠశాలల్లో 5వ తరగతి ప్రవేశానికి రేపటి(సోమవారం)లోగా మీ సేవా లేదా ఆన్లైన్ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసు కోవాలని కొండపాక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ టి. శశిధర్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గురుకుల పాఠశాలలో 5వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవచ్చని, ఆసక్తి గల విద్యార్థులు www.tswries.gov.in వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు.



టెన్త్ విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ

నవతెలంగాణ-సదాశివపేట

మండలంలోని తంగడపల్లి గ్రామంలో కరుణం రాజేశ్వర్ జ్ఞాపకార్థం ఆయన కుమారుడు కరుణం సందీప్ శనివారం టెన్త్ విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్, రెండు పెన్నులు, స్కేల్, వాటర్ బాటిల్ పంపిణీ చేశారు. అనం తరం ఆయన మాట్లాడుతూ.. తమ గ్రామంలో విద్యార్థులకు పరీక్షా కిట్టు పంపిణీ చేయడం ఆనందంగా ఉన్నదన్నారు. ఉగాది తర్వాత స్కూల్‌కి అవసరమగు కంప్యూటర్స్ కూడా అందజేస్తామన్నారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల సహ కారంతో మరిన్ని కార్యక్రమాలు చేపడుతామన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, మండల కాంగ్రెస్ పార్టీ ఉపా ధ్యక్షులు సక్కరి సంగమేశ్వర్, టీజేఆర్ యువసేన అధ్యక్షులు అమాది రాజు, ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు కె.శేఖర్, పెంట రెడ్డి, నవీన్, ఆంజనేయులు, బంధయ్య, భరత్, కామల్‌రెడ్డి పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ వాహనదారులపై కొరడా

నవతెలంగాణ-ఝరాసంగం

మద్యం తాగి వాహనాలు నడిపితే సహించేది లేదని.. డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తున్న వాహనదారులపై మరోసారి స్థానిక ఎస్ఐ రాజేంద్రరెడ్డి కొరడా ఝులిపించారు. గత వారం డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించి ఐదు మందిపై కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. తాజాగా శనివారం సాయంత్రం మండలంలోని ఏడాకులపల్లి ఎక్స్ రోడ్డు వద్ద వాహనదారులకు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు అధికమవుతున్నాయి. వీటిని నియంత్రించాలనే డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు. వాహనదారులు అన్ని పత్రాలను కలిగి ఎల్మెట్ ధరించి వాహనాలు నడపాలని, లేని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వర్ష బీభత్సం







- మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలు
- రాళ్లవానతో పైర్లకు తీవ్ర నష్టం
- లోతట్టు ప్రాంతాల్లో నీట మునిగిన పంటలు
- కదలని వ్యవసాయ శాఖ
- కన్నీరవుతున్న రైతులు
- పట్టణాలు, పల్లెల్లో చిత్తడి చిత్తడి
- పారిశుద్ధ్యం లోపిస్తే వ్యాధులు ప్రబలే ప్రమాదం

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఉపరితల ద్రోణి ప్రభావంతో మూడు రోజులుగా వర్షాలు కురుస్తున్నాయి. గురువారం, శుక్రవారం, శనివారం కురిసిన వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. వడగండ్ల వాన పడడం, వీపరీతమైన గాలి వీచడం, భారీ వర్షం కురియ డంతో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. అకాల వర్షాల బీభత్సం వల్ల పంటలకు తీవ్రమైన నష్టం వాటిళ్ తోంది. గాలీదుమారం వల్ల కరెంట్ స్తంభాలు వొరగడం, చెట్లు విరిగిపడడం, విద్యుత్‌కు అంతరాయమేర్పడం, పట్టణా లు, పల్లెల్లో లోతట్టు ప్రాంతాలు జలమయంగా మారడం, రాళ్లతో కూడిన జడివాన కురియడంతో పైర్లు నేలవాలడం, దెబ్బతినడం జరిగింది. వాతావరణం చల్లబడి వర్షాకాలాన్ని తలపిస్తుండడంతో జనం ఇబ్బంది పడుతున్నారు. నాలుగైదు రోజులుగా భారీ, అతిభారీ వర్షాలు కురిసే పరిస్థితి ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. వికారాబాద్‌తో పాటు సంగారెడ్డి జిల్లాలోనే భారీ వర్షం కురుస్తుంది. సంగారెడ్డి జిల్లాలో గురువారం వడగండ్ల వాన పడింది. జహీరాబాద్, కంగ్టి, రాయికోడ్, సంగారెడ్డి, పుల్కల్, మునిపల్లి, న్యాల్‌కల్, కొండా పూర్, నాగల్‌గిద్ద, మొగుడంపల్లి, ఝరాసంగం, సదాశివ పేట, మనురు, కోహీర్, అందోల్, పటాన్‌చెరు, జిన్నారం వంటి మండలాల్లో భారీ వర్షం కురుస్తోంది. మరో రెండు మూడు రోజుల పాటు వర్షం కురిసే అవకాశముందం టున్నారు. మెదక్ జిల్లాలో మెదక్, పాపన్నపేట, పెద్దశంక రంపేట, చేగుంట, హవేళీఘన్‌పూర్, రామయంపేట, నర్సాపూర్, తూప్రాన్, మనోహరబాద్, కౌడిపల్లి, సిద్దిపేట జిల్లాలో గజ్వేల్, సిద్దిపేట నియోజకవర్గాల్లోని పలు మండ లాల్లో ఓ మోస్తరు వర్షం పడుతోంది. సంగారెడ్డి జిల్లాలోనే అకాల వర్షం ప్రభావం తీవ్రంగా ఉండడంతో జనం ఇబ్బందులు పడుతున్నారు. మూడు రోజులుగా ఉమ్మడి మె దక్ జిల్లాలో అకాల వర్షాలు కురుస్తున్నాయి. సంగారెడ్డి జిల్లా లో అత్యధిక మండలాల్లో వర్షం కురుస్తోంది. జిల్లాలోని రా యికోడ్ మండలంలో శనివారం 75.8 మిల్లీ మీటర్ల వర్షాపా తం నమోదైంది. పుల్కల్‌లో 68.0, నాగల్‌గిద్దలో 63.3, కొండాపూర్‌లో 50.3, న్యాల్‌కల్‌లో 43.5, జహీరాబాద్‌లో 39.5, సల్తార్‌లో 31.0, మొగుడంపల్లిలో 30.0, ఝరాసం ఘంలో 29.0, సదాశివపేటలో 25.0, మనురులో 22.0, కోహీర్ 21.0, ముక్తాపూర్ 18.5, అల్గోల్ 15.8, అన్నసాగ ర్‌లో 14.8, సంగారెడ్డిలో 13.0, రుద్రారంలో 12.0, ముని పల్లి 12.0, పాశమైలారంలో 11.0, వట్‌పల్లిలో 9.0, లక్ష్మీ నగర్‌లో 8,6, ఆందోల్‌లోని పల్‌వట్లలో 7.0, సిర్గాపూర్‌లోని కడ్‌పట్‌లో5.3, అమీన్‌పూర్‌లోని కృష్ణారెడ్డి పేటలో 5.0, రామచంద్రాపురంలోని బీహెచ్ఈఎల్ 4.0, హత్నూర, కంగ్టి, కల్హేర్, గుమ్మడిదలలో 2.0 మిల్లీ మీటర్ల చొప్పున వర్షం కురిసింది. సంగారెడ్డి జిల్లాలో అధిక వర్షాపాతం నమోదవుతుంది. అకాల వర్షాలు కురుస్తుండడంతో ఏడాది సగటు వర్షాపాతానికి మించి నమోదవుతుంది.

పంటలకు తీవ్ర నష్టం

అకాల వర్షాల వల్ల యాసంగి పంటలకు తీవ్ర నష్టం వాటిళ్లుతుంది. గురువారం జహీరాబాద్, నారాయణఖేడ్, సంగారెడ్డి, ఆందోల్ నియోజకవర్గాల్లోని పలు మండలాల్లో రాళ్ల వాన పడింది. భారీ వర్షంతో పాటు వడగండ్లు పడడం, ఈదరు గాలులు వీచడంతో మొక్కజొన్న, జొన్న, వరి, కూరగాయల పైర్లు నేలవాలాపోయాయి. రాళ్లు పడడంతో పూత దశతో ఉన్న పైర్లకు తీవ్ర నష్టం ఏర్పడింది. వరిపైర్లు ఎక్కువ శాతం పొట్ట దశలో ఉన్నాయి. రాళ్లు పడడంతో పొట్ట విచ్చుచుని పైర్లు దెబ్బతిన్నాయి. దీంతో కాత నిలువదని రైతులు వాపోతున్నారు. మొక్కజొన్న పైర్లు కూడా నేలకు వాలడంతో చెట్లకు కాచే కంకులు నేలవాలి దె బ్బతింటున్నాయి. ఆకుకూరలు, కూరగాయాల సాగు కూడా గణనీయంగా ఉంది. వర్షాల వల్లల పూతతంతా రాలిపో యింది. పూత రాలడం వల్ల కాతకాసే అవకాశముండదని రైతులు పేర్కొంటున్నారు. కొండాపూర్, సదాశివపేట, సం గారెడ్డి, జహీరాబాద్, న్యాల్‌కల్, రాయికోడ్ వంటి ప్రాంతాల్లో మొక్కజొన్న, కూరగాయాల పంటలకు అధికంగా నష్టం జరిగింది. సింగూర్ జలాలతో వరి భాగా సాగైన ఆందోల్ నియోజకవర్గంలో లోతట్టు ప్రాంతంలో పంటలు నేలవాలి దెబ్బతిన్నాయి. వరదనీరు చేరి పొలాల్లో నీరు నిల్వ ఉండడంతో పైర్లు పాడవుతున్నాయని పలువురు రైతులు చెబుతున్నారు. మామిడి తోటల్లో కాయలు రాలిపోయాయి. ఆలస్యంగా పూత పూసిన తోటల్లో పిందెలు రాలిపోయాయి. కొన్ని చోట్ల కరెంట్ సరఫరాకు అంతరాయం ఏర్పడడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడాల్సి వస్తుంది. సంగారెడ్డి, జహీరాబాద్, పటాన్‌చెరు, నారాయణఖేడ్ పట్టణాలతో పాటు ఇతర మండలాలు గ్రామాల్లో వర్షం నీరు నిల్వ ఉండడంతో రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి సంగారెడ్డి పట్టణంలో చౌరస్తా, పాత బస్టాండ్, కొత్త బస్టాండ్ ఏరియాలో వరద నీరు నిల్వ ఉండడంతో మ్యాన్‌హెూల్స్, డ్రైయినేజీ కాల్వలు ఉప్పొంగి ప్రవహించడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వాతావరణం ఒక్క సారే మార్పు చెందడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. చెత్తచెదారం పేరుకుపోయాయి. పారిశుధ్యం లోపిస్తే వ్యాధులు ప్రబలే ప్రమాదముంది.

పంట నష్టాన్ని అంచనా వేయాలి

వర్షాల వల్ల దెబ్బతిన్న పైర్లను పరిశీలించి నష్టాన్ని అంచనా వేయాలి. క్షేత్ర స్థాయిలో పర్యటించి పంట నష్టాన్ని అంచనా వేసి వ్యవసాయ శాఖ అధికారులు ప్రభుత్వానికి పంపాలి. ప్రభుత్వం పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలి. కూరగాయలు, పండ్ల తోటలు, మొక్కజొన్న పైర్లకు పూత రాలిపోతే దిగుబడులు పూర్తి రాకుండా పోతాయి. ప్రభుత్వం పంట నష్టం వాటిల్లిన రైతుల్ని ఆదుకోవాలి.

– నర్సింహారెడ్డి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి, సంగారెడ్డి

నష్టం వాటిల్లితే పరిశీలిస్తాం

వర్షాలకు పంటలు దెబ్బతింటే క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తాం. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో పైర్లకు ఏ మేరకు నష్టం వాటిల్లిందనేది చూడడానికి మండల వ్యవసాయ అధికారులు పొలాలను పరిశీలిస్తున్నారు. మూడు రోజులుగా అకాల వర్షాలు కురుస్తున్నందున రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. వర్షాల వల్ల పంటలకు తెగుళ్ల సోకే అవకాశముంది. తగిన జాగ్రతలు తీసుకోవాలని సూచించారు.

– నర్సింహారావు, జిల్లా వ్యవసాయ అధికారి

మహిళ హత్య కేసులో నిందితుడి అరెస్ట్



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణంలోని మహబూబ్‌సాగర్ చెరువలో ఇటీవలే లభ్యమైన మహిళ హత్యకేసులో నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు ఎస్పీ రమణకుమార్ తెలి పారు. సంగారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్‌లో డీఎస్పీ రవీంద్రా రెడ్డి, ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ రెడ్డితో కలిసి నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఎస్పీ వివరాలు వెల్లడించారు.

కర్ణాటకలోని బీదర్ జిల్లా నాగారం గ్రామానికి చెందిన లక్ష్మణ్‌కు 10 ఏండ్ల క్రితం కవిత(28)తో వివాహం జరిగిం ది. వారికి ఓ కూతురు, ఇద్దరు కుమారులు ఉన్నారు. అయితే లక్ష్మణ్ వేరొకరితో వివాహేతర సంబంధం పెట్టుకోవడంతో కుటుంబంలో మనస్పర్ధలు వచ్చాయి. దీంతో భర్తతో వేరుగా ఉంటూ.. సంగారెడ్డిలో నివసిస్తున్నది. అలాగే కోహీర్ మండ లం పొడ్డిమల్ గ్రామానికి చెందిన కృష్ణయ్య వృత్తిరీత్యా మంగలి పనిచేస్తూ సంగారెడ్డి పట్టణంలోని రామ్‌నగర్ కాలనీలో నివసిస్తున్నాడు. అయితే ఓ నెలక్రితం సంగారెడ్డి పాతబస్టాండ్ వద్ద కవితకు, కృష్ణయ్యకు పరిచయం ఏర్పడి.. వివాహేతర సంబంధానికి దారి తీసింది. దీంతో అప్పటి నుంచి వారిద్దరూ కలిసి ఒకే రూం లో ఉంటున్నారు. ఈ క్రమంలో ఆమె మరొకరితో వివాహేతర సంబంధం పెటు కున్నదని కృష్ణయ్యకు తెలిసింది. ఈనెల 12న అతడు ఇంట్లో పడుకొని ఉండగా.. రాత్రి అందాద 11.00 గంటలకు కవిత ఇంటికి వచ్చింది.. దీంతో ఇప్పటి వరకు ఎక్కడికి వెళ్ళావు అని అతడు అడగ్గా.. ఇద్దరి మధ్య వాగ్వివాదం జరిగింది. ఈ క్రమంలో కృష్ణయ్య కోపంతో ఆమె తలపై బలంగా కొట్టాడు. ఆమె స్పృహ తప్పి పడిపోగా తలను బలంగా నేలకు కొట్టి.. అనంతరం గొంతు నులిమి హత్య చేశాడు. ఆమె చనిపోయిందని నిర్ధారించుకున్నాక.. తన రూమ్ బయట ఉన్న ఒక గోనె సంచి తీసుకువచ్చి.. ఆమె చేతులు, కాళ్లను, తలను చున్నీతో ఒక్క దగ్గరకు కట్టేసి గోనె సంచిలో కుక్కి.. అదే రోజు మధ్య రాత్రి అందాద 1.00 గంట ప్రాంతంలో బుజాలపై ఎత్తుకొని మహబూబ్ సాగర్ చెరువు ఒడ్డున పడవేశాడు. మళ్ళీ అదే దారిలో ఇంటికి వచ్చాడు. కాగా దర్యాప్తు అనంతరం శనివారం రోజున నిందితుడిని పోలీ సులు పట్టుకున్నారు. కాగా 24 గంటల్లో నేరాన్ని చేదించిన సంగారెడ్డి టౌన్ ఇన్‌స్పెక్టర్ శ్రీదర్ రెడ్డి, క్రైమ్ సిబ్బందిని ఎస్పి, డిఎస్పీలు అభినందించారు.

గిరిజనుల ఆర్థిక అభ్యున్నతికి పెద్దపీట

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి
- ఐలాపూర్‌తాండాలో ఘనంగా సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్, జగదాంబ మాత దేవాలయాల విగ్రహ ప్రతిష్ఠాపన



నవతెలంగాణ-అమీన్‌పూర్

ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో గిరిజనులు అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు వెళుతున్నారని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని అన్ని తాండాల్లో సంత శ్రీ సేవాలాల్ మహారాజ్, జగదాంబ మాత దేవాలయాల నిర్మాణాలు పూర్తి చేస్తున్నామన్నారు. అమీన్‌పూర్ మండల పరిధిలోని ఐలాపూ ర్ తాండాలో నూతనంగా నిర్మించిన సంత శ్రీ సేవాలాల్ మహారాజ్ మరియు జగదంబ మాత దేవాలయాల విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తాండాలను గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దడంతో పాటు రాజకీయరంగంలోనూ రిజర్వేషన్లు కల్పించి పరిపాలనలో భాగస్వాములు చేసిన మహో న్నత నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. నియో జకవర్గంలోనూ గిరిజనుల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నా మన్నారు. ప్రజలందరూ భక్తి భావం పెంపొందిం చుకో వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దేవాన ందం, జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ మాధవి రవి నాయ క్, కిష్టారెడ్డిపేట గ్రామ సర్పంచ్ కృష్ణ, సీనియర్ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అకాల వర్షం..అపార నష్టం



- మండలంలో 382 ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లినట్టు అంచనా
- మండల వ్యవసాయ అధికారి వెంకటేష్

నవతెలంగాణ-ఝరాసంగం

గత రెండ్రోజుల నుంచి మండలంలోని ఆయా గ్రామా ల్లో అకాల వర్షం కురిసి రైతులకు అపార నష్టం వాటిలినట్టు మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ తెలిపారు. ఈ మేరకు దెబ్బతిన్న పంటను శనివారం ఆయన పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలం లోని 8 క్లస్టర్ల కింద వ్యవసాయ విస్తరణ అధికారులు గ్రామాల వారిగా క్షేత్రస్థాయి పంట నష్ట వివరాలను సేకరిం చారన్నారు. వారి అంచనా ప్రకారం మొక్కజొన్న 90 ఎకరాలు, జొన్న పంట 190 ఎకరాలు, శనగ పంట 10 ఎకరాలు, ఉద్యాన పంటలైన మామిడి తోటలు 70 ఎకరా లు, వివిధ రకాల కూరగాయ పంటలు 22 ఎకరాల పంట లకు నష్టం వాటిల్లినట్లు తెలిపారు. ఈ గణాంకాలను జిల్లా ఉన్నత స్థాయి అధికారులకు పంపిస్తామన్నారు. అంతేకా కుండా శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి కప్పాడ్ గ్రామంల ోని ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రహరీ కూడా పడిపోయిన ట్టు మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామారావు పేర్కొన్నారు.

ఆంజనేయ స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవాలు

నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట పట్టణంలోని గంజి వెనకాల గల శ్రీ పంచముఖి ఆంజనేయ స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవ ఉత్సవాలను ఏకాదశి శనివారం రోజున ఘనంగా నిర్వహి ంచారు. శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర టెక్స్ టైల్స్ వెంకటాపురం వెంకటేశం కుమారులు సత్యనారాయణ, నాగేష్, జీవన్ దంపతుల ఆధ్వర్యంలో దుర్గమ్మ మందిరం నుంచి సామ ూహిక కళశాల ఊరేగింపు డప్పు వాయిద్యాలు భజన కార్యక్ర మంలో ద్వారా ఆలయం చేరుకుని.. పంచముఖి ఆంజనేయ స్వామి వారికి అభిషేకం ప్రత్యేక పూజలు చేశారు. అనం తరం ఆలయ పూజారి మహేష, బ్రహ్మశ్రీ మాడుగుల సర్వో త్తమ శర్మ బృందం ఆధ్వర్యంలో గణపతి పూజ, వాచనం లా ంటి కార్యక్రమాలు చేపట్టారు. తదనంతరం భక్తులకు తీం ర్థప్రసాదాలతో పాటు అన్న ప్రసాద వితరణ చేశారు. ధార్మి క



కార్యక్రమంలో గాండ్ల విశ్వ నాథం, సురేష్, కె.శ్రీనివాస్, నరేం దర్ రెడ్డి, శ్రీకాంత్, సురేష్, ఆంజనేయులు, హితేందర్, చం ద్రసేనుడు, నర్సింలు, హనుమాన్, గంగాధర్, గణేష్, సం తోష్,రామకృష్ణ, రమేష్ వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలి



నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

మధ్యాహ్న భోజనకార్మికులకు గత పది నెలలుగా బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని.. వాటిని వెంటనే విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు దాసరి కళావతి డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం సిద్దిపేట కలెక్టర్ కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన కార్మికులతో ధర్నా నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. గత పది నెలలుగా మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులు ఇవ్వలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే పెం డింగ్ బిల్లు చెల్లించాలన్నారు. అలాగే రూ. 2000 వేతనాలు పెంచుతూ ఇటీవల ప్రభుత్వము జీవో తీసుకొ చ్చిందని.. ఆ జీవో ప్రకారం జీతాలను ఇవ్వాలన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించి.. ఉద్యోగ భద్రత కల్పి ంచాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజమణి, లక్ష్మి, స్వరూప, ఐలయ్య, బాలయ్య, నరసయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు

స్నేహితుడి కూతురు వివాహానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-జగదేవపూర్

ముదిరాజ్ సంఘం మండలాధ్యక్షుడు, రాష్ట్ర బీసీ రత్న అవార్డ్ గ్రహీత రాగుల రాజు ముదిరాజు తన చిన్న నాటి స్నేహితుడు దండే ఉపేందర్ కూతురు వివాహానికి శనివా రం హాజరై పదివేల రూపాయల ఆర్థిక సాయం అందిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్నేహితులు ఎల్లవేళల క్షేమంగా ఉండాలని ప్రతి నిత్యం కోరు



కుంటానన్నారు. నిత్యజీవితంలో సంపాదనతోపాటు సేవా భావాన్ని కూడా అలవర్చుకోవాలన్నారు. ఆయన వెంట బాలరాజు, భాస్కర్, వెంకటేష్, కుమార్ ఉన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలను విరమించుకోవాలి





నవతెలంగాణ-పటాన్‌చెరు

కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఇప్పటికైనా కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను విరమించుకోవాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభు త్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధా నాలను నిరసిస్తూ ఏప్రిల్ 5న జరుగే మజ్దూర్, కిసాన్ సంఘర్ష్ ర్యాలీని జయప్రదం చేయాలంటూ శనివారం పట్ట ణంలోని శ్రామిక భవన్‌లో కార్మిక సదస్సులో నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర బీజ ేపీ ప్రభుత్వం గత ఎనిమిదేళ్లుగా అమలు చేస్తున్న కార్పొరేట్, మతోన్మాద అనుకూల విధానాలను, రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను తక్షణం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. అఖిలభారత సంఘాల పిలుపులో భాగంగా సిఐ టియు, తెలంగాణ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాలు గ్రామస్థాయి నుండి మండల, జిల్లా కేంద్రాల వరకు విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్మిక హక్కులు, కార్మిక చట్టాల రక్షణ, నాలుగు లేబర్ కోడ్స్ రద్దు, విద్యుత్ సవరణ బిల్లు 2022 ఉపసమరణ, కనీస వేతనం రూ.26,000, ధరల పెరుగుదల నియంత్రించడం, కనీస పెన్షన్ 10వేలు ఇవ్వాలని, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని, తదితర డిమాండ్ల సాధన కోసం ఏప్రిల్ 5న లక్షలాది మందితో చలో పార్లమెంట్ కార్యక్రమం జరుగుతుందన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ ఆర్థిక, సార్వభౌమత్వానికి సవాలు ఎదురైందన్నారు. భారత రాజ్యాంగ మనుగడే ప్రశ్నార్థకంగా మారిందన్నారు. నిరంకుశ, నియంతృత్వ పాలన కొనసాగుతుందని విమర్శిం చారు. ప్రజాస్వామ్యానికి ముప్పు ఏర్పడిందని ఆవేదన చెందారు. ఈ పరిస్థితుల్లో దేశానికి వెన్నుముకగా ఉన్న రైతు, పారిశ్రామిక ప్రగతికి, సంపద సృష్టిలో చెమటోడుస్తున్న కార్మిక, కష్టజీవుల డిమాండ్ల పరిష్కారానికి తలపెట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పాండురంగారెడ్డి, నాయకులు నర్సింహారెడ్డి, రాజు, శేషగిరి, తిరుపతి, మనిరాజు ,మల్లేష్, వివిధ పరిశ్రమల నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

జోగిపేట : కేంద్ర ప్రభుత్వం గత 8 ఏండ్లుగా దేశంలో అమలు చేస్తున్న కార్పొరేట్ మతోన్మాద అనుకూల విధా నాలను, రైతు, కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను తక్షణమే ఉపసంహరించుకోవాలని సీఐటీయూ ఆందోల్ డివిజన్ కార్యదర్శి డి. విద్యాసాగర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు జోగిపేటలో శనివారం చలో ఢిల్లీ వాల్ పోస్టర్‌ను ఆవిష్క రించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కార్మిక హక్కు లు, కార్మిక చట్టాల రక్షణ, నాలుగు లేబర్ కోడ్స్ రద్దు, విద్యు త్ సాధన బిల్లు 2022 ఉపసంహరణ, ఉపాధి హామీ చట్టానికి నిధులు పెంచాలని, పని దినాలు 200 రోజులకు పెంచలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దత్తు, మ హబూబ్ ఆలీ, రమేష్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ విద్యార్థులను మోసం చేస్తున్న ప్రభుత్వం



నవతెలంగాణ-గజ్వేల్

రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేస్తున్నదని టీజేఎస్ కో-ఆర్డినేటర్ నీరుడి స్వామి ఆరోపించారు. టీఎస్‌పీ ఎస్సీ ప్రశ్నపత్రాల లీకేజీ పైన హైకోర్టు సెట్టింగ్ జడ్జి తో విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ జన సమితి (టీజేఎస్) అధినేత కోదం డరాం ఇచ్చిన పిలుపు మేరకు.. స్వామి మాట్లా డుతూ.. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ బోర్డును ప్రక్షాళన చేసి ఉద్యోగాల భర్తీ ప్రక్రియ పారదర్శకంగా చేయాలన్నారు. అలానే ప్రశ్న పత్రం లీకేజీలో నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. దీని వెనుక ప్రభు త్వ పెద్దల ప్రమేయం ఉందని ఆరోపించారు. ముఖ్య మంత్రి దీనికి బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నోటిఫికేషన్స్ రద్దు ద్వారా నష్టపోయిన ప్రతీ నిరు ద్యోగ అభ్య ర్థికి లక్ష రూపాయలు ప్రభుత్వం ఇవ్వాలన్నారు. నీళ్ల పేరుతో కాళేశ్వరంలో కమీషన్లు తీసుకు న్నారని.. నేడు నియామకాల విషయంలో పైసల కోసం పరీక్ష పేపర్‌లు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. దీని మీద సమగ్ర విచా రణ జరిపి చర్యలు తీసుకునే వరకు టీజేఎస్ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని హెచ్చరించారు.

నిరుపేదలను ఆదుకోవడమే ధ్యేయం

నవతెలంగాణ-పుల్కల్

ప్రతి నిరుపేదలను ఆదుకోవడమే తమ ధ్యేయంగా పనిచేస్తున్నామని సీడీసీ డైరెక్టర్ జైపాల్ నాయక్ అన్నారు. గ్రామానికి చెందిన బొమ్మరాజు సాయిలు ద్వితీయ పుత్రుడు వెంకట్ వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం వారికి చెక్కును అట్టి అందజేశారు. ఈ సంద ర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.. ప్రతీ నిరుపేదను ఆదుకోవడమే ధ్యేయంగా పని చేస్తున్నామ న్నారు.ఉల్కల్ ఉమ్మడి మండలంలో ఎక్కడైనా నిరుపేదలు పెళ్లి చేసుకుంటే తమ సొంత ఖర్చులతో వారికి సహాయం అందించేందుకుసిద్ధంగా ఉన్నామన్నారు. బీఆర్ఎస్, అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ సహాయ సహకా రాలతో ఇలాంటి సేవా పనులు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



మనూర్‌లోభారీ వర్షం

నవతెలంగాణ-మనూర్

మండల కేంద్రాలైన మనూర్, నాగల్గిగిద్దలతో పాటు తోర్నల్, వల్లూరు, గుడూర్, తుంనూర్ బెల్లపూర్, దోసపల్లి తదితర గ్రామాల్లో శుక్రవారం రాత్రి భారీ వర్షాలు కురిశాయి. వర్షంతో పాటు విపరీతమైన గాలి వీయడంతో మొక్కజొన్న పంట మొత్తం నేలకొరిగింది. అలాగే మామిడి కాయలు రాలిపోయి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. అకాల వర్షాలతో పంటలు మొత్తం దెబ్బతిన్నాయని.. ప్రభుత్వమే ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.



ఘనంగా ఎత్నిక్ డే

నవతెలంగాణ-సంగారెడ్డి

సెయింట్ ఆంథోనీస్ మహిళా డిగ్రీ కళాశాలలో శనివారం ఎత్నిక్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంప్రదాయ వస్త్రధారణలతో వేడుకలకు హాజరయ్యారు. కళాశాల డైరెక్టర్ విజయరెడ్డి. స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ అరుణరెడ్డి, అకాడమిక్ కౌన్సిలర్ డాక్టర్ కృష్ణకుమారి, ప్రిన్సిపల్ జవహర్‌లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థినిలు అందరూ విభిన్న సంస్కృతులు ప్రతిబింబించేలా వస్త్రధారణలతో కనువిందు చేశారు. ట్రెడిషన్ ఫ్యాషన్ వాక్, నృత్య పోటీలు నిర్వహించారు. ట్రెడిషనల్ ఫ్యాషన్ వాక్ నృత్యాల పోటీలలో విజేతలకు బహుమతులను అందజేశారు.



నాలుగో రోజు పరీక్షలు ప్రశాంతం

నవతెలంగాణ-సంగారెడ్డి

ఇంటర్ పరీక్షల్లో భాగంగా శనివారం ఇంటర్ సెకండ్ ఇయర్ ఇంగ్లీష్ పరీక్ష ప్రశాంతంగా జరిగినట్టు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి గోవింద్ రామ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ ఇంగ్లీష్ పరీక్షకు జిల్లాలో 96.90 శాతం అభ్యర్థులు హాజరయ్యారన్నారు. మొత్తం 15,559 మంది విద్యార్థులకు గాను 15,076 మంది విద్యార్థులు హాజరయ్యారని, 483 మంది గైరాజరైనట్లు తెలి పారు. డిఇసి మెంబర్లు 5 పరీక్షా కేంద్రాలను, హెచ్‌పిసి సభ్యులు 4, ఫ్లయింగ్ స్క్వాడ్స్ 10, సిట్టింగ్స్ స్క్వాడ్స్ 4 కేంద్రాలను, డిఐఈఓ 4 కేంద్రాలను సందర్శించారన్నారు.

మహిళలకు ఉచిత బ్యూటీ పార్లర్ శిక్షణ

నవతెలంగాణ-సంగారెడ్డి

మెదక్, సంగారెడ్డి జిల్లాలకు చెందిన 18 నుంచి 45 ఏండ్లలోపు మహిళలకు ఉచితంగా బ్యూటీ పార్లర్ శిక్షణ ఇవ్వనున్నట్టు స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ డైరెక్టర్ వంగా రాజేంద్రప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షనా కాలంలో వారికి ఉచిత భోజనం, వసతి కూడా కల్పిస్తామన్నారు. నెలరోజుల ఈ శిక్షణా కార్యక్రమం ఉంటుం దని.. మార్చి 24 నుంచి ప్రారంభం అవుతుందన్నారు. ఈ సదవకాశాన్ని మహిళలు ఉపయోగించుకోవాలన్నారు. ఆసక్తి గలవారు రేషన్ కార్డ్, ఆధార్ కార్డ్, పదో తరగతి మెమో జిరాక్స్ కాపీలతోపాటు నాలుగు పాస్పోర్ట్ సైజ్ ఫొటోస్, బ్యాంక్ అకౌంట్ వివరాలతో ఈనెల 21వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు 9704446956, 9490129839 నెంబర్ ల లో సంప్రదించాలన్నారు.

మైనార్టీ రుణాల కోసం దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట పురపాలక సంఘం పరిధిలో మైనారిటీ రుణాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు మున్సిపల్ కమిషనర్ ఓ ప్రకటలో తెలిపారు. దరఖాస్తును చేసుకునేవారు పురపాలక సంఘం కార్యాలయంలోని మెప్మా విభాగంలో ఈనెల 22లోగా దరఖాస్తునలు అందజేయాలన్నారు.

మైనార్టీలకు రుణాల కోసం రేపు ఇంటర్వ్యూలు

నవతెలంగాణ-న్యాల్‌కల్

మైనార్టీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకున్న వారికి రేపు(సోమవారం) మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు ఉంటాయని ఎంపీడీఓ వెంకటరెడ్డి పత్రికా ప్రకటలో తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వారందరూ హాజరుకావాలన్నారు. ఉదయం 10 గంటలకు ఇంటర్వ్యూ ఉంటుం దని.. హద్నూర్, కొత్తూరు (బి), చాల్కి బ్యాంక్ అధికారులు పాల్గొంటారన్నారు.



స్వచ్ఛ మున్సిపాల్టీకి కృషి చేయాలి

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

ప్రతీ ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతా పాటించి స్వచ్ఛ మున్సిపాల్టీ కోసం కృషి చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న స్వచ్ఛ సర్వేక్షన్ ప్రక్రియలో భాగంగా శనివారం జ్యోతినగర్‌లో స్వచ్ఛత కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, కాలనీవాసులు, మహిళలు చీపురు పట్టి పరిసరాలను శుభ్రం చేశారు. పోగైన చెత్తను తొలగించి ప్రదేశాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ చంద్రారెడ్డి మాట్లాడుతూ.. ప్రజలు ప్రతి ఒక్కరూ స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో భాగస్తులు కావాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛ మున్సిపాలిటీకి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు శేఖర్ , వెంకటేష్, సాయి , కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.



పోచమ్మగుడి నిర్మాణానికి రూ.25 వేల విరాళం

నవతెలంగాణ-కంది

మండలంలోని మామిడిపల్లి గ్రామంలో నిర్మిస్తున్న పోచమ్మ గుడి నిర్మాణం కోసం మండల కన్వీనర్ జంగన్న ఆధ్వర్యంలో శనివారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పులిమామిడి రాజు రూ.25వేల విరాళం అందజేశారు. కాగా గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ రాజన్నను శాలువా, పూలదండలతో సన్మానించారు.



దెబ్బతిన్న పంటల్లో అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని ముంగి, గణేష్ పూర్, మెటల్‌కుంట , డప్పుర్, హద్నూర్, హుసేల్లి గ్రామాల్లో అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటను వ్యవసాయ అధికారులు శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జొన్న, మొక్కజొన్న, ఉలిగడ్డ, టమాట, సన్‌ఫ్లవర్, మామిడి కాయ, పంటలను ఏఈవోలు పరిశీలించి వివరాలు సేకరించారు. మండలంలోని 19 గ్రామాలలో 117 ఎకరాల పంట నష్టం జరిగిందని.. అందులో వ్యవసాయ పంట 76 ఎకరాలు, ఉద్యానవన పం టలు 41 ఎకరాలు ఉన్నదన్నారు. 31 మంది రైతుల కు పం ట నష్టం వాటిలిందని అంచనా వేశామని.. ఈ రిపోర్ట్‌ల ను జిల్లా వ్యవసాయ అధికారులకు పంపిస్తామన్నారు. మండల వ్యవసాయ అధికారి లావణ్య తదితరులు పాల్గొన్నారు.



రూ.116తో భద్రాచలం తలంబ్రాలు బుకింగ్

నవతెలంగాణ-నారాయణఖేడ్

ఆర్టీసీ ద్వారా కేవలం రూ.116 మాత్రమే చెల్లించి భద్రాచలం తలంబ్రాలు బుక్ చేసుకోవచ్చు అని ఆర్టీసీ మార్కెటింగ్ సెల్ ఇంచార్జి పాండు ఒక ప్రకటలో తెలిపారు. నారాయణఖేడ్ చుట్టుపక్కల గ్రామాల భక్తులు రాములవారి కళ్యాణ తలంబ్రాలు బుక్ చేసుకోవాలని.. రాముల వారి కళ్యాణమైన వెంటనే అందజేస్తామన్నారు. మరిన్ని వివరాలకు 9441071134 సంప్రదించాలన్నారు.

నోటికాడి కూడు.. నేలపాలు

- అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటలు
- ఆందోళనలో రైతన్నలు
- అన్నదాతను ఆదుకోవాలి : టీపీసీసీ సభ్యులు వై.నరోత్తం





నవతెలంగాణ-జహీరాబాద్

చేతికొచ్చిన పంటలు అకాల వర్షాలతో నేలకొరిగాయి. అన్నదాతల ఆశలన్నీ నీటిపాలయ్యాయి. ఏపుగా పెరిగిన చేన్లు మొత్తం.. వర్షం ధాటికి నేలపై చాపలా పర్చుకుపోయాయి. దీంతో అప్పలు తెచ్చి పెట్టిన పెట్టుబడి మొత్తం వరద నీటిలో కొట్టుకుపోయిందని.. ప్రభుత్వమే తమను ఆదుకోవాలని అన్నదాతలు కోరుతున్నారు.

జహీరాబాద్ నియోజకవర్గ పరిధిలోనీ జహీరాబాద్, న్యాలకల్, ఝరాసంఘం, కోహీర్, మొగుడంపల్లి మండ లాల్లో అకాల వర్షానికి పెద్ద ఎత్తున పంటలు దెబ్బతిన్నాయి. మామిడి, బొప్పాయి, టమాట, జొన్న, గోధుమ, పుచ్చకాయ, మిర్చి, ఉల్లి, వెల్లుల్లి, అరటితోపాటు కూరగాయ పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. జహీరాబాద్ మండలంలోని మల్చల్మ షేకాపూర్ గ్రామాల్లో పెద్ద సంఖ్యలో వడగండ్ల వాన పడడంతో పంటలు పూర్తిస్థాయిలో నేలమట్టమయ్యాయి. కోహ్లీ సర్జరావ్‌పేట, పైడిగుమ్మల్ ఖానాపూర్‌లలో కూడా పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. సజ్జరావుపేట్‌తాండా, మీర్జాంపల్లి తాండా, విట్టునాయక్‌తాండా, మొగుడంపల్లి మండల పరిధిలో రెండ్రోజులుగా వడగండ్ల కురవడంతో పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పంటలను పరిశీలించిన వై.నరోత్తం..

అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటను పార్టీ నాయకులతో కలిసి టీపీసీసీ సభ్యులు వై.నరోత్తం శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈదురు గాలుకు మామిడి పిందెలు మొత్తం నేల రాలాయన్నారు. బడంపేట, కోహిర్ మండలంపై వడ్లగండ్ల ప్రభావం ఎక్కువగా ఉన్నదన్నారు. ఆ గ్రామ పరిధిలో సుమారు 150 ఎకరాల్లో మక్కా పంట మొత్తం నేల మట్ట అయిందన్నారు. నియోజకవర్గంలో సుమారు 1000 ఎకరాల్లో పంట నష్టం జరిగిందన్నారు. బడంపేట గ్రామంలో ఒక ఇంటి పైన కప్పిన రేకులు గాలికి ఎగిరిపోయి వేరే చోట పడిందని.. దీంతో ఆ పేద కుటుంబం తీవ్ర ఇబ్బందులు పడుతున్నదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి.. అధికారులతో సర్వే చేయించి రైతులకు పంటనష్టం చెల్లించాలన్నారు. అలాగే రేకులు ఎగిరిపోయిన కుటుంబానికి కూడా చేయూ తనివ్వాలన్నారు. ఈ పరిశీలనలో మండల కో ఆప్షన్ సభ్యులు మైనోద్దీన్, మహ్మద్ యూసుఫ్,దాయానంద్ పాటిల్, సుధాకర్, బాల్‌రాజ్, రాచన్న, శ్రీపాల్, ప్రతాప్, రమేష్, అలిమోద్దీన్, యం.నర్సింలు, మ్యాతరి భూమయ్య, బి.జగన్న, బాబు పటేల్, మ్యాతరి అశోక్, ఎల్లప్ప, మిట్ట ప్రతాప్ పాల్గొన్నారు.



భూ సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-కొండాపూర్

మండలంలోని భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ రైతుసంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ ఆఫీస్ ఎదుట శనివారం ధర్నా నిర్వహించి.. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే.రాజయ్య మాట్లాడుతూ.. మండలంలోని మహందాపూర్, ముని దేవునిపల్లి, కుతుబ్‌సాయిపేట గ్రామాల్లో పేదలు కొన్నేండ్ల నుంచి అసైన్మెంట్ భూములను కాసు చేసుకొని జీవిస్తున్నారన్నారు. అయితే కేసీఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత భూ ప్రక్షాళన పేరుతో.. అసైన్మెంట్ భూమిని, పాస్ పుస్తకాలను ధరణిలో లేకుండా ఆపివేశారన్నారు. దీంతో వివిధ గ్రామాల రైతులు మీసేవాల చుట్టూ తిరిగినా.. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకన్నా సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. ఈ యొక్క అసైన్మెంట్ భూములను వెంటనే పరిష్కారం చేయాలన్నారు. లేని యెడల రైతులను ఏకం చేసి పోరా టాలు చేస్తామని హెచ్చరించారు. జిల్లా ఉపాధ్యక్షులు బి. యాదవరెడ్డి, జిల్లా నాయకులు మాణిక్ రెడ్డి, రాములు, గోపాల్, అమృతమ్మ, సుశీల, చంద్రమ్మ, మానెమ్మ పాల్గొన్నారు.

సెక్యూరిటీ సూపర్వైజర్స్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-సంగారెడ్డి

సెక్యూరిటీ సూపర్వైజర్స్ రెండో బ్యాచ్ శిక్షణ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు దుర్గాబాయి మహిళా శిశు వికాస్ జిల్లా మేనేజర్ ఎం.సుగుణ ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి జిల్లా పరిధిలోని మెదక్, సిద్దిపేట, సంగారెడ్డి జిల్లాల్లో గల గ్రామీణ ప్రాంతాల్లోని 18 నుంచి 35 ఏండ్ల వరకు గల ఆర్థికంగా వెనుకబడిన మహిళల నుంచి ఎంప్లాయిమెంట్ జనరేషన్ మార్కెటింగ్ మిషన్ ద్వారా ఇచ్చే సెక్యూరిటీ సూపర్వైజర్స్ రెండో బ్యాచ్ శిక్షణ కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామన్నారు. శిక్షణా కాలపరిమితి మూడు నెలలు అని.. ఇంటర్ పాస్ అయిన వారు అర్హులన్నారు. శిక్షణ కాలంలో ఉచిత వసతి, భోజన సదుపాయాలు ఉంటాయన్నారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో శిక్షణ ఉంటుందన్నారు. అభ్యర్థినులు భద్రత కొరకు అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. శిక్షణ తర్వాత ఉద్యోగం కల్పిస్తామన్నారు. ఈ శిక్షణా కార్యక్రమం ఈనెల 16న ప్రారంభం అయిందని.. ఆసక్తిగల అభ్యర్థులు వెంటనే జిల్లా మేనేజర్ దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రం మహిళా ప్రాంగణం బైపాస్ రోడ్ సంగారెడ్డి వారి కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని కోరారు. మిగిలిన వివరాలకు 9490 2427 89, 901400979, 9703039541 సంప్రదించాలన్నారు. దరఖాస్తుతో పాటు స ఎస్ఎస్‌సి మెమో (జనన తేదీ ధ్రువీకరణ కొరకు, ఇంటర్ మెమో,ఆధార్‌కార్డ్,కుల ధ్రువీకరణ పత్రం, తెల్లరేషన్ కార్డ్ (లేదా) బిపిఎల్,ఆదాయ ధ్రువీకరణ పత్రం, నివాస ధ్రువీకరణ పత్రం,పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు-6, బ్యాంక్‌అకౌంట్ జిరాక్స్ తీసుకురావాలన్నారు.

బొల్లారంలో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం

చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీకి వినతిపత్రం

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

బొల్లారంలో ట్రాఫిక్‌కి తీవ్ర అంతరాయం కలుగుతున్నదని.. ఇందుకు వెంటనే ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని బీజేపీ సీనియర్ నేత కేజేఆర్ ఆనందకృష్ణారెడ్డి, 22 వ వార్డు కౌన్సిలర్ శ్రీకాంత్ యాదవ్, టి.రవీందర్ రెడ్డిలు శనివారం జిల్లా ఎస్పీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బొల్లారంలోని గాంధీ సర్కిల్ దగ్గర సుమారు 500 మీటర్లు పొడువునా ట్రాఫిక్ ఎక్కడికక్కడ నిలిచిపోతున్నదన్నారు. దీంతో స్థానికులతో పాటు కార్మిక సోదర సోదరీ మణులుకు, విద్యార్థులకు, ఉద్యో గస్తు లకు తీవ్ర ఇబ్బందులుఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.



కాబట్టి అక్కడ ట్రాఫిక్ పోలీస్ సిగ్నల్ వ్యవస్థను, సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా ట్రాఫిక్ అంతరాయం కలిగించే వ్యకులుపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

కందిలో ప్రభుత్వ భూములు కబ్జా

- సీనియర్ సర్వేయర్లతో సర్వే నిర్వహించాలి
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా కమిటీ డిమాండ్



నవతెలంగాణ-కంది

మండల కేంద్రంలోని ప్రభుత్వ భూములు కబ్జాకు గురవుతున్నాయని.. వెంటనే సీనియర్ సర్వేయర్లతో సర్వే చేయించి ప్రబుత్వ భూములను కాపాడాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గల 615 సర్వే నెంబర్‌లో పేదలను సమీకరించి ఇండ్ల స్థలాలు ఇవ్వాలని సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.నర్సింలు మాట్లాడుతూ.. మండల కేంద్రంలోని 460 నుంచి 615 సర్వేనెంబర్‌లలో ప్రభుత్వ భూమి ఉన్నట్టు రికార్డుల్లో ఉన్నదన్నారు. అయితే ఈ భూముల్లో కొంతమంది పెద్దలు కబ్జాలో ఉన్నట్టు తెలుస్తున్నదన్నారు. పేదల ఇండ్ల స్థలాల కోసం 100 గజాలు అడిగితే ప్రభుత్వ యంత్రాంగం పరిగెత్తుకుంటూ వచ్చి పేదలను చెదరగొడుతుందని.. అలాంటిది బడాబాబులు కబ్జా చేస్తే మాత్రం నిమ్మకునీరెత్తినట్టు వ్యవహరిస్తున్నదన్నారు. రికార్డుల్లో వేల ఎకరాలు ప్రభుత్వ భూములుగా చూపిస్తున్నప్పుడు, ఆ భూములను పేదలకు ఎందుకు పంచడం లేదని ప్రశ్నించారు. సీనియర్ సర్వేయర్లతో కమిటీని వేసి ప్రభుత్వ భూములను సర్వే నిర్వహిస్తే వేల ఎకరాల భూములు బయటికి వస్తుందన్నారు. వెంటనే అధికార యంత్రాంగం సర్వేలు నిర్వహించి పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. లేనియెడల పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం ఆర్.ఐ సంతోష్ కుమార్ స్థలం వద్దకు వచ్చి అధికారులతో మాట్లాడి సమస్య ను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. దీంతో వారు తాత్కాలికంగా నిరసనను వాయిదా వేశారు. ఈ నిరసనలో దాదాపు 200 మంది గ్రామ పేదలు పాల్గొన్నారు.

మజ్దూర్ కిసాన్ సంఘర్ష ర్యాలీని జయప్రదం చేయాలి

నవతెలంగాణ-కొండాపూర్

దేశానికి వెన్నెముకగా ఉన్న రైతు, పారిశ్రామిక ప్రగతి సంపద సృష్టిలో కష్టజీవుల డిమాండ్ల పరిష్కారం కోసం తలపెట్టిన మజ్దూర్ కిసాన్ సంఘర్ష ర్యాలీని జయప్రదం చేయాలని ప్రజాసంఘాల నాయకులు పిలుపునిచ్చారు. శనివారం మండలంలో సీఐటీయూ, రైతు, వ్యాకస ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మండల సదస్సు నిర్వహించారు. ఈ కార్యమానికి ముఖ్యఅతిథిగా బి.యాదవరెడ్డి హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు కొమ్ముకాస్తున్నదన్నారు. నూతన వ్యవసాయ చట్టాలతో విద్యుత్ సవరణ బిల్లుతో వ్యవసాయాన్ని అదానీ, అంబానీలకు కట్టబెడుతున్నారన్నారు. కార్మిక హక్కులను కాలరాస్తూ నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చారన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీకి బడ్జెట్లో నిధులు తగ్గించి చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్నారన్నారు. మతం పేరుతో మనుషుల మధ్య విభేదాలు సృష్టిస్తు న్నారన్నారు. ఈ పరిస్థితుల్లో రైతులు, కార్మికుల



సమస్యల పరిష్కారం కోసం తలపెట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని ప్రజలు విజయవంతం చేయాలన్నారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే రాజయ్య, సీఐటీయూ మండల కార్యదర్శి బాబురావు, వ్యవసాయ రంగం కార్మిక మండల కార్యదర్శి నర్సింలు, కెవిపిఎస్ మండల కార్యదర్శి రాంచం దర్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి అర్జున్, రైతు సంఘం జిల్లా సభ్యులు మాణిక్ రెడ్డి రాములు, అమృతమ్మ, సంజీవులు, పద్మమ్మ, గోపాల్, సురేష్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ దేవాలయ కమిటీ అధ్యక్షుడిగా రాములు



నవతెలంగాణ-జహీరాబాద్

శాంతినగర్ హనుమాన్ దేవాలయం ఆలయ కమిటీ అధ్యక్షులుగా పి. రాములు నేత, ప్రధాన కార్యదర్శిగా వై. తులసి దాస్ గుప్తాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు అధ్యక్ష కార్యదర్శులు తెలిపారు. శనివారం ఏర్పాటు చేసిన కమిటీ సభ్యుల సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. కార్యవర్గ సభ్యులు గా, సలహా సంఘం అధ్యక్షులుగా సగం అంజయ్య, జనార్దన్ దేశ్ పాండే జె. మాధవరెడ్డి, ఉపాధ్యక్షులుగా గన్నారం సుభాష్, నాగన్న యాదవ్, ఎల్ఐసిసి, వెంకటేశం, పల్లపు శేఖర్ సహాయ కార్యదర్శులుగా గాజుల మోహన్ యు. వెంకట్ సాగర్ టి. శ్రీధర్ పల్లె ప్రవీణ్ ముదిరాజ్, కోశాధికారిగా భరత్ లాల్ ఓజా న్యాయసలహాదారులుగా మా శెట్టి జగదీష్ విశ్వనాథ్ స్వామి మరియు సాంస్కృతిక కార్యదర్శులుగా ఏ. కృష్ణచారి కార్యవర్గ సభ్యులుగా దన్నారం బసవరాజ్, గన్నారం మాణిక్, ప్రభు, ఆర్. సత్యనారాయణ రెడ్డి, విజయ్ కుమార్, అయ్యప్ప రెడ్డి, గొల్ల సంగన్న లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ.. తమ పై నమ్మకంతో దేవాలయ కార్యవర్గ సభ్యులందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజులలో ఆలయాన్ని ఇంతకు మరింత రెట్టింపుగా అభివృద్ధి చేసి అందరి మన్ననలు పొందుతామన్నారు.

ఖమ్మంపల్లి పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్

నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని ఖమ్మంపల్లి ప్రాథమిక పాఠశాలలో శనివారం ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉపసర్పంచ్ శాంతమ్మ ప్రారంభించారు. విద్యాకమిటీ చైర్మెన్ నర్సింలు, ప్రధానోపాధ్యాయులు ఖంరోద్దీన్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



గీతమ్‌లో జాతీయ రీసెర్చ్ సింపోజియం

నవతెలంగాణ-పటాన్‌చెరు

గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ (జీఎస్ఏ) హైదరాబాద్ ఆధ్వర్యంలో మే 19-20 తేదీల్లో 'నేషనల్ రీసెర్చ్ సింపోజియం'ను నిర్వహించనున్నట్టు డైరెక్టర్ ప్రొఫెసర్ జి. సునీల్ కుమార్ శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సింపోజియం 'ఆర్కిటెక్చర్, అర్బనిజం-బిల్ట్ ఎన్విరాన్మెంట్' అనే ఇతివృత్తంపై ఆధారపడి ఉంటుందన్నారు. సమర్థమైన రూపకల్పన (డిజైన్), నాణ్యమైన రేఖాచిత్రా (డ్రాయింగ్‌లతో పాటు ఖాతాదారులు, సహోద్యోగులు, ఇతర వాటాదారులకు తమ ఆలోచనలు, డిజైన్లను వివరించడానికి ఆర్కిటెక్ట్ కు మంచి పదజాలం, రాత నైపుణ్యాలు అవశ్యమన్నారు. పరిశోధనా పత్రాన్ని రాయడం వలన విద్యార్థులు వివిధ వనరుల నుంచి సమాచారాన్ని విశ్లేషించడానికి, మూల్యాంకనం చేయడానికి, విమర్శనాత్మక ఆలోచనా నైపుణ్యాలను పెంపొందించడానికి, నూతన ఆలోచనలు, దృక్కోణాలను అన్వేషించడానికి, భవిష్యత్తు కెరీర్ అవకాశంగా పరిశోధనపై ఆసక్తిని పెంపొందించుకోవడానికి ఉపకరిస్తుందన్నారు. ఆర్కిటెక్చర్ రంగంలోని నిపుణులతో తమ పనిని పంచుకోవడానికి, తమ పరిశోధనపై వారి అభిప్రాయాన్ని స్వీకరించడానికి ఆర్కిటెక్చర్ విద్యార్థులకు ఈ సింపోజియం ద్వారా తాము ఓ అవకాశం కల్పిస్తున్నామని సునీల్ చెప్పారు. తాము కనుగొన్న విషయాలను ఇతరులకు తెలియజేయడానికి, కొత్త వ్యక్తులను పరిచయం చేసుకోవడానికి, వినూత్న ఆలోచనలు, ప్రచురణ అవకాశాల గురించి తెలుసుకోవడానికి, వ్యక్తిగత వత్తిపరమైన అభివృద్ధికి దోహదపడటానికి తాము ఈ వేదికను ఏర్పాటు చేస్తున్నట్టు ఆయన వివరించారు. ఈ సింపోజియంలో పాల్గొనేవారు తమ పత్రాలను 15 ఏప్రిల్ 2023లోగా సమర్పించాలని, అత్యుత్తమ పేపరు ప్రశంసా పత్రంతో పాటు ఆకర్షణీయమైన నగదు పురస్కారాలు కూడా ఉంటాయని సునీల్ కువార్ తెలియజేశారు. పత్ర సమర్పణ చేసే వారికి ఉచితంగా నే పాల్గొనే వీలు కల్పిస్తున్నామని, దానితో పాటు థర్డ్ ఏసీ రైలు టిక్కెట్లు, వసతి సౌకర్యాలను కల్పిస్తు న్నామన్నారు. మరిన్ని వివరాల కోసం spaul@gitam.eduకు ఈ-మెయిల్ చేయాలని సూచించారు.

వీవోఏలను సేర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

ఐకేపీ వీవోఏలను సేర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, మహిళా సంఘాల సభ్యులకు అభయహస్తం పెన్షన్ ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు డిమాండ్ చేశారు. శనివారం ఐకేపీ వీవోఏల మూడోరోజు సమ్మెలో భాగంగా కలెక్టరేట్ వద్ద ధర్నాకు పెద్ద ఎత్తున వీఏవోలు తరలివచ్చారు. ఈ సందర్భంగా సాయిలు మాట్లాడుతూ.. ఐకేపీ వీవోఏలను సే ర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. గ్రామంలో సమైక్య సంఘాల భవనం నిర్మించాలన్నారు. ప్రమాద బీమా రూ.10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 20 ఏండ్లుగా ఐకేపీ వీవోఏలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నా.. కనీస వేతనం ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వారికి కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి సమస్య పరిష్కరించాలని.. లేనిచో ప్రభుత్వ పిలుపులు బహిష్కరిస్తామని హెచ్చరించారు. అనంతరం అడిషనల్ పీడీకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు నగేష్, ముస్తఫా, నాయకులు అనిత, మల్లయ్య, నరేందర్, మంజుల, శోభ, భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్, సబితమ్మ సహా..

పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులందరూ రాజీనామా చేయాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

టీఎస్‌పీఎస్‌సి పరీక్షా పత్రాల లీకేజీలకు బాధ్యత వహిస్తూ కేటీఆర్, సబితమ్మ సహా పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులందరూ వెంటనే రాజీనామా చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు ఎం. నరేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. టీఎస్‌పిఎస్‌సి అధికారులు, తెలంగాణ ప్రభుత్వ వైఫల్యం కారణంగా లక్షలాదిమంది నిరుద్యోగుల జీవితాలు ప్రశ్నా ర్థక ంగా మారాయన్నారు. కేవలం బీఆర్ఎస్ నాయకుల అను చరుల కోసం, పార్టీ రక్తసంబంధీకులకు ఉద్యోగాలు కల్పిం చాలనే ఉద్దేశంతోనే పరీక్ష పత్రాలను లీకేజీ చేశారని ఆరోపి ంచారు. బీజేపీ నాయకులు హన్మంతు రెడ్డి, కోవూరు సంగ మేశ్వర, రాజేశ్వర రావు దేష్పండే, గోదావరి అంజిరెడ్డి, శివరా జ్ పాటిల్, రవి శంకర్, జగన్నాథ్, జనార్దన్ రెడ్డి, పో చారం రాములు, సత్యనారాయణ, ఎడ్ల రమేష్, సారకృష్ణ, ఆశ్వంత, మురళీధర్ రెడ్డి, నర్సింహ రెడ్డి, ఆకుల సాయి కువ మార్, సురేందర్, రమేష్ ఠాకూర్ తదితరులు పాల్గొన్నారు.



లోక్ అదాలత్‌లను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-జోగిపేట

కక్షిదారులు లోక్ అదాలత్‌లను సద్వినియోగం చేసుకోవాలని జోగిపేట మున్సిఫ్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి ధనలక్ష్మి అన్నారు. శనివారం కోర్టు ఆవరణలో బ్యాంకు లోక్ అదాలత్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ.. ఇరువార్గాలు రాజీ కుదుర్చుకొని కేసులను పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకుకు సంబంధించిన పిఎల్‌సి కేసును పరిష్కరించడం జరిగింది. సీనియర్ న్యాయవాది ఎస్ కృష్ణారెడ్డి, న్యాయవాదులు నర్సింలు, లింగమయ్య, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.





గురుకుల పాఠశాల ప్రవేశానికి గడువు పెంపు

సాంఘిక సంక్షేమ గురుకుల ప్రిన్సిపాల్ జయలక్ష్మి



నవతెలంగాణ-కొల్చారం

గురుకుల పాఠశాలల్లో ఐదవ తరగతిలో ప్రవేశానికి పరీక్ష గడువును ఈ నెల 20వ తేదీ వరకు పొడిగించినట్లు కొల్చారం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ జయలక్ష్మి పేర్కొన్నారు. ఆసక్తిగల విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల స్టడీ సర్టిఫికేట్లు, కులం, ఆదాయం, నివాస ధృవపత్రాలతో పాటు రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫొటోలను ఈ నెల 20వ తేది లోగా మీసేవ లేదా ఆన్లైన్ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. గడువు పెంపును సువర్ణావకాశంగా భావించి, ఆలస్యం చేయకుండా ఈ నెల 20లోగా దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు.

పేదింటి వధువుకు పుస్తె మట్టెలు అందజేత

నవతెలంగాణ-నర్సాపూర్

మాసాయిపేట్ మండలానికి చెందిన సిద్ది రాములు కూతురు వివాహానికి శివంపేట మండల పరిధిలోని పిలుట్ల గ్రామానికి చెందిన ప్రముఖ సంఘ సేవకులు సేవారత్న అవార్డు గ్రహీత బండారి గంగాధర్ తనవంతు సహాయంగా శనివారం పుస్తె మట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ నాగేష్, పెద్దపులి శంకర్, కుమ్మరి నాగరాజు, బండారి సాయి కిరణ్ తదితరులు ఉన్నారు.



విద్యార్థులను సమష్టిగా చదివిస్తే రాణిస్తారు

- జిల్లా కలెక్టర్ రాజార్షి షా

నవతెలంగాణ-వెల్దుర్తి

ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమష్టి కృషితో విద్యార్థులను చదివిస్తే వారు అనుకున్న రంగాల్లో స్థిరపడతారని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. మండల కేంద్రంలో ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని శనివారం తనిఖీ చేశారు. అనంతరం కలెక్టర్ రాజర్షిషా మాట్లాడారు. జిల్లాలో 31 కేంద్రాల్లో పకడ్బందీ బందోబస్తు మధ్య అధికారుల సహకారంతో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయన్నారు. అనంతరం స్థానికంగా గల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను తనిఖీ నిర్వహించి పరిశీలించారు. పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో జిల్లా విద్యాధికారి రాధా కిషన్ మండల విద్యాధికారి యాదగిరి, హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య, కేజీబీవీ ఎస్ఓ ఫాతిమాలతో కలిసి మాట్లాడారు. కేజీబీవీ ఉపాధ్యాయ సిబ్బందిని బోధన తీరును అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు శత శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా తీర్చిదిద్దాలన్నారు. సమావేశానికి వచ్చిన విద్యార్థులు తల్లిదండ్రులతో మాట్లాడుతూ విద్యార్థులు ఎలా చదువుతున్నారు, ఏ సబ్జెక్టుల్లో ఎన్ని మార్కులు తెచ్చుకుంటున్నారని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల భవిష్యత్తు ను దృష్టిలో పెట్టుకొని ఫోన్, టీవీల ఆడంబరాలకు దూరంగా ఉంచి కష్టపడి చదువుకునే విధంగా కృషి చేయాలన్నారు. పాఠశాలలో తాగునీటి కొరత ఉందని వాటర్ ప్లాంట్ చెడిపోయిందని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, మిషన్ భగీరథ నీటిని తాగాలని, ఆ నీటి ద్వారానే ఆరోగ్యంగా ఉంటారన్నారు. వేడి వాటర్ కొరకు సోలార్ సిస్టం ఏర్పాటుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థులు మాత్రం ఇష్టంతో చదివి 10 జిపి సాధించి ఉన్నత చదువుల కోసం పరుగులు తీయాలన్నారు. జ్ఞానం మీ వద్ద ఉంటే సమాజం మీ వెనక ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగవర్ధన్ , ఎంపీడీవో వెంకటలక్ష్మి, స్థానిక సర్పంచి భాగ్యలక్ష్మి, ఆంజనేయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.





ఏప్రిల్ 5న చలో ఢిల్లీ



నవతెలంగాణ-నిజాంపేట

సీఐటీయూ తెలంగాణ రైతు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శనివారం నిజాంపేట మండల కేంద్రంలో ఆటో జాత ప్రచార యాత్రను సీఐటీయూ జిల్లా కార్యదర్శి బసవరాజు, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి కే మల్లేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం గత ఎనిమిది నెలలుగా దేశంలో అమలు చేస్తున్న కార్పొరేట్ మతోన్మాద విధానాలను రైతు కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను తక్షణమే విరమించుకోవాలన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ఉపాధిలో హామీ పథకంలో బడ్జెట్ తగ్గించడంతో ఉపాధి కూలీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. మోడీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థల అనుకూల విధానాల వల్ల కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికుల ప్రయోజనాలు తీవ్రంగా దెబ్బ తింటున్నాయన్నారు. ఇలాంటి ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా సీఐటీయూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆటో జాత ప్రారంభించామన్నారు. ఈ ఆటో జాత జిల్లాలోని 21 మండలాలు చుట్టేసి, 20వ తేదిన ముగింపు చేస్తామన్నారు. ఈ కార్యక్రమాన్ని అన్ని రంగాల కార్మికులు జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ నీలం బాబు, వ్యవసాయ మండల కన్వీనర్ పంజా ఎల్లం, హమాలీ కార్మికులు నర్సింలు, ప్రశాంత్,ఎల్ల స్వామి, పారిశుద్ధ కార్మికులు రవి, ఇందిరా, మైసయ్య, కుమార్, నరసవ్వ నాగవ్వ ఎల్లవ్వ, తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ కలహాలతోవ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-పాపన్నపేట

కుటుంబ కలహాలతో పురుగు మందు తాగి చికిత్స పొందుతూ ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని కొడుపాక గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. ఎస్ఐ విజయ్ కుమార్ కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. కొడుపాక గ్రామానికి చెందిన పిట్ల శివరాములు (55) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. గత కొంత కాలంగా మద్యానికి బానిసగా మారాడు. ఈ విషయమై భార్య మందలించింది. దీంతో కలత చెందిన శివరాములు శుక్రవారం సాయంత్రం ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుమందు తాగాడు. కుటుంబీకులు వచ్చి చూసే సరికి వాంతులు చేసుకుంటూ కింద పడి ఉండడంతో వెంటనే స్థానికులు సాయంతో చికిత్స నిమిత్తం ఆటోలో మెదక్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు.మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటాం

బీఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ చెక్కు లను అందజేసిన ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి



నవతెలంగాణ-హవేలి ఘనపూర్

మెదక్ నియోజకవర్గంలోని ప్రతి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తకు అండగా ఉంటామని, ప్రతి కార్యకర్తను కాపాడుకుంటామని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి అన్నారు. శనివారం హవేలి ఘనపూర్ మండలం శమ్నాపూర్ గ్రామానికి చెందిన అంబాల రాజయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా నామిని అయిన అతని భార్య అంబాల రాజవ్వకు రూ.2 లక్షలు అందజేశారు. గంగాపూర్ గ్రామానికి చెందిన పద్మిని స్వామి విద్యుత్ షాక్‌తో మృతి చెందగా, నామిని అయిన అతని భార్య పద్మిని సంతోషకు రూ.2 లక్షలు బీఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ ద్వారా మంజూరైన చెక్కును ఇఫ్కో డైరెక్టర్ యం.దేవేందర్ రెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చనిపోయిన కార్యకర్త కుటుంబానికి పార్టీ ఇన్సూరెన్స్ చెక్కు కొండత భరోసా అని అన్నారు. కార్యకర్తలకు ఎల్లప్పుడూ బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హవేళిఘనాపూర్ మండల పార్టీ అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి, మెదక్ జిల్లా ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు మాణిక్ రెడ్డి, శమ్నాపూర్ సర్పంచ్ నిజ్జని. లింగం, మెదక్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాప.సాయిలు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాగి అశోక్, లింగ రెడ్డి, వెంకట్, యాద గౌడ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పశు మిత్రులను వర్కర్లుగా గుర్తించాలి

- జీవో 60 ప్రకారం వేతనాలు చెల్లించాలి
- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేశం



నవతెలంగాణ-మెదక్ టౌన్

మెదక్ జిల్లా పశు మిత్ర వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర కమిటి పిలుపు మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు మల్లేశం ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 2500 మంది పశుమిత్రలు పనిచేస్తున్నారన్నారు. రైతుల పాడి పశువులకు వైద్యం అందించే దిశగా ప్రభుత్వం ఐకెపీల నుంచి శిక్షణ ఇచ్చారన్నారు. కానీ ఇప్పటికి 8 సంవత్సరాల నుంచి పని చేస్తున్న పశు మిత్రలకు కనీస వేతనం ఇవ్వడం లేదని, ప్రభుత్వం గుర్తించడం లేదన్నారు. పగలు, రాత్రి తేడా లేకుండ రైతుల పశువులకు అన్ని రకాలుగా వైద్యం అందిస్తున్నా, ప్రభుత్వం మాత్రం వైద్యానికి సంబంధించి ఉపయోగపడే మెడికల్ కిట్లు ఇవ్వకపోవడం చాలా దారుణమన్నారు. పశు మిత్రల పైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వివక్షతను వీడాలన్నారు. వెంటనే ఏఐ ట్రేనింగ్ కూడా మధ్యలోనే ఆపేసారని ఆయన తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మధ్యలో ఆపిన ఏఐ ట్రేనింగ్ వెంటనే పూర్తి చేయాలని, కనీస వేతనం చెల్లించాలని, పీఫ్, ఈ ఎస్ఐ, ఉద్యోగ భద్రత సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రూ.10 లక్షల ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. పని సమయంలో గ్లౌజులు, మాస్కులు ఇవ్వాలన్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాబోయే రోజుల్లో ఆందోళన పోరాటాలు చేస్తామని మల్లేశం హెచ్చరించారు.



ఇద్దరు చైన్‌స్నాచర్ల అరెస్ట్

- మూడు తులాల బంగారు పుస్తెల తాడు, రెండు సెల్ ఫోన్లు, బైక్ స్వాధీనం
- డీఎస్పీ యాదగిరి రెడ్డి



నవతెలంగాణ-రామాయంపేట

చైన్ స్నాచింగ్‌కు పాల్పడ్డ ఇద్దరు దొంగలను రామాయంపేట పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. శనివారం డీఎస్పీ యాదగిరి రెడ్డి మాట్లాడుతూ రామాయంపేటలో శుక్రవారం చైన్ స్నాచింగ్‌కు పాల్పడ్డ ఇద్దరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు తెలిపారు. రామాయంపేట మండలం సుతారిపల్లి గ్రామానికి చెందిన రాగి రాజమణి స్థానిక ఎస్‌బీఐ బ్యాంకు ముందు నిలపడి ఉండగా, ఇద్దరు బైక్‌పై వచ్చి ఆమె మెడలో నుంచి మూడున్నర తులాల పుస్తెల తాడును లాక్కెళ్లి పోయారని, విషయం తెలుసుకున్న పోలీసులు సీసీ కెమెరాలను పరిశీలించి దొంగతనానికి పాల్పడ్డ వారు నిజాంపేట వైపు వెళ్తున్నట్టు గుర్తించారన్నారు. కోనాపూర్ వద్ద వెహికిల్స్ తనిఖీ చేస్తుండగా సాయంత్రం ఇద్దరు అనుమానాస్పదంగా కనపడటంతో వారిని అదుపులోకి తీసుకుని విచారించగా, చైన్ స్నాచింగ్ నేరాన్ని అంగీకరించారని ఆయన తెలిపారు. చైన్ స్నాచింగ్‌కు పాల్పడ్డ ఇద్దరు కూడా పాత నేరస్థులేనని ఆయన తెలిపారు. అందులో ఒకరు సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పోతారెడ్డి పేటకు చెందిన కుర్నాల్ పల్లి రంజిత్ కుమార్ కూలీ పనులు చేస్తూనే దొంగతనాలకు పాల్పడుతున్నాడని తెలిపారు. ఇతనిపై భూంపల్లి పీఎస్‌లో 7 కేసులు, దుబ్బాకలో 1 కేసు ఉన్నట్లు డీఎస్పీ యాదగిరి రెడ్డి వివరించారు. రంజిత్‌కుమార్ ఫిబ్రవరి 25వ తేదిన జైలు నుంచి బయటకు వచ్చారన్నారు. అలాగే దుబ్బాక మండలం దుంపల పల్లి గ్రామానికి చెందిన దొమ్మాట సుధాకర్ పేయింటర్‌గా పని చేస్తున్నాడని, ఇతనిపై దుబ్బాక పీఎస్‌లో రెండు ఫోక్సో కేసులు నమోదయ్యాయన్నారు. ఇతను సైతం జైల్‌కు వెళ్లి జనవరి 30వ తేదిన బయటకు వచ్చారని తెలిపారు. వీరిద్దరికీ సిద్దిపేట జైలులో పరిచమేర్పడి, వీరిద్దరు కలిసి రామాయంపేటలో చైన్ స్నాచింగ్‌కు పాల్పడినట్లు డీఎస్పీ తెలిపారు. నిందితుల వద్ద నుంచి మూడు తులాల బంగారు పుస్తెల తాడుతో పాటు, రెండు సెల్ ఫోన్లు, బైక్‌ను స్వాధీనం చేసుకుని, ఇద్దరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు డీఎస్పీ తెలిపారు. ఈ కేసులు చాకచక్యంగా వ్యవహరించి దొంగలను తక్షణమే పట్టుకున్న రామాయంపేట సీఐ సిహెచ్ చంద్రశేఖర్ రెడ్డి, ఎస్సై రంజిత్‌లను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో సీ ఐ చంద్రశేఖర్ రెడ్డి, ఎస్ఐ రంజిత్, సిబ్బంది ఉన్నారు.

ఆటో డ్రైవర్‌ను చితకబాదిన ఆర్టీఏ అధికారి

నవతెలంగాణ-నర్సాపూర్ : ఆటో ఆపలేదని ఆటో డ్రైవర్‌ను అందరు చూస్తుండగానే రోడ్డుపై ఆర్‌టీఏ అధికారి పిడికిళ్లతో చితకబాదిన సంఘటన నర్సాపూర్‌లో శనివారం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి నర్సాపూర్ పట్టణంలోని హైదరాబాద్ వెళ్లే మార్గంలో మెదక్ జిల్లా మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ రీఛార్డ్ మేయర్ తన సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేస్తున్నారు. ఈ క్రమంలో అటువైపుగా వస్తున్న ఆటో డ్రైవర్ లకావత్ కిరణ్ అధికారులను చూసి భయపడి ఆటోను ఆపకుండా తీసుకుని పారిపోయాడు. ఇది గమనించిన ఆర్‌టీఏ అధికారి రీఛార్డ్ మేయర్ తన వాహనంలో ఆటోను వెంబడించి పట్టుకున్నారు. ఆటో ఎందుకు ఆపకుండా తీసుకెళ్తున్నావం టూ ఆర్‌టీఏ అధికారి ఆటో డ్రైవర్ కిరణ్‌ను బూతులు తిడుతూ అందరు చూస్తుండగానే పిడికిళ్లతో చితక బాదాడు. అందరూ చూస్తున్న విషయం గమనించి బస్ డిపో లోపలికి తీసుకువెళ్లి ఆటో డ్రైవర్ కిరణ్‌పై ఆర్టీఏ అధికారి రీఛార్డ్ మేయర్ మరోసారి చితకబాదాడు దీంతో ఆటో డ్రైవర్ కిరణ్ తనపై అకారణంగా ఆర్టీఏ అధికారి దాడి చేశాడని పోలీసులను ఆశ్రయించాడు.

శ్రీధర్ గుప్తాపై రూ.10 కోట్లకు పరువు నష్టం దావా వేస్తా

- పోలీసులు చర్యలు తీసుకోకుంటే కోర్టుకు వెళ్తా
- రైస్‌మిల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చంద్రపాల్



నవతెలంగాణ-మెదక్ రూరల్

శ్రీధర్ గుప్తాపై 10 కోట్ల పరువు నష్టం దావా వేస్తా, పోలీసులు చర్యలు తీసుకోకుంటే కోర్టుకు వెళ్తానని రైస్ మిల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు తొడుపునూరు చంద్రపాల్ స్పష్టం చేశారు. మెదక్ పట్టణంలోని మార్కెట్ యార్డులో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తప్పులు కప్పిపుచ్చుకునేందుకు నర్సాపూర్ పట్టణానికి చెందిన రైస్‌మిల్లర్ శ్రీధర్‌గుప్తా తనపై, జిల్లా అసోసియేషన్‌పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నాడన్నారు. అసోసియేషన్ డబ్బులు స్వాహా చేసినట్లు తనపై తప్పుడు ఆరోపణలు చేసి, తన పరువుకు భంగం కలిగించినందుకుగాను అతనిపై రూ.10 కోట్లకు పరువునష్టం దావా వేస్తానని హెచ్చరించారు. తనను చంపుతానని బెదిరించడంపై పోలీసులకు ఫిర్యాదు చేశానని, చర్యలు తీసుకోకుంటే కోర్టులో ప్రైవేట్ కేసు ఫైల్ చేస్తానని తెలిపారు. సివిల్ సప్లై డిపార్ట్‌మెంట్ నిబంధనల ప్రకారమే రైస్ మిల్లులకు ధాన్యం కేటాయింపు, గోదాముల అలాట్‌మెంట్ చేస్తారన్నారు. సివిల్ సప్లై ఆఫీసర్‌లు నిబంధనలకు విరుద్దంగా ఏరియా, జిల్లా అసోసియేషన్ ఆమోదం, ష్యూరిటీలు లేకుండానే శ్రీధర్ గుప్తాకు చెందిన రైస్‌మిల్లులకు రూ.36 కోట్ల విలువైన 1,800 మెట్రిక్ టన్నుల ధాన్యం కేటాయించారని విమర్శించారు. మిల్లులు నడపకుండానే బియ్యం సరఫరా చేస్తుండగా గోదాం ఇంచార్జిలు, క్యూసీ ఆఫీసర్‌లు అతనితో కుమ్మక్కై, బియ్యం పాస్ చేస్తున్నారని తెలిపారు. మిల్లులకు గోదాం కేటాయింపులో తన ప్రమేయం ఏమి లేదన్నారు. శ్రీధర్ గుప్తాకు జిల్లా అసోసియేషన్‌లో సభ్యుడు కాకున్నా, తాను జిల్లా ఉపాధ్యక్షుడినని చెప్పుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. ఈ సమావేశంలో మెదక్, నర్సాపూర్, తూప్రాన్ ఏరియా రైస్‌మిల్లర్స్ అసోయేషన్ అధ్యక్షులు సంతోష్ రెడ్డి, రాజేంద్ర ప్రసాద్, వెంకటేశం, జిల్లా కోశాధికారి గౌరి శంకర్, నాయకులు చందర్, ఎం.శంకర్, అశోక్, శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

శబరిమలైలో అయ్యప్ప స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే మదన్ రెడ్డి



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి శబరిమలై వెళ్లి అక్కడ శ్రీ అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు. అనంతరం అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నర్సాపూర్ నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడూ సుఖసంతోషాలతో ఉండాలని అయ్యప్ప స్వామిని వేడుకున్నారు. అంతేగాక నర్సాపూర్ పట్టణ సమీపంలో నిర్మిస్తున్న శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణం అయ్యప్ప స్వామి దీవెనలతో త్వరగా పూర్తి కావాలని ఎమ్మెల్యే మదన్ రెడ్డి కోరుకున్నారు ఈ ఎమ్మెల్యే మదన్ రెడ్డి వెంట ప్రతాప్ రెడ్డి, మనోహర్, అంజిరెడ్డి, సుభాష్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రమేష్ గౌడ్ ఉన్నారు.

విద్యార్థుల భవిష్యత్తు గురించి కలలు కందాం

- మనమంతా చేయి చేయి కలుపుదాం
- కలలను నిజం చేద్దాం
- జిల్లా విద్యాధికారి రాధాకిషన్



నవతెలంగాణ-వెల్దుర్తి

విద్యార్థుల భవిష్యత్తు గురించి కలలు కందాం, మనమంతా చేయి చేయి కలిపి కలలను నిజం చేసుకుందామని జిల్లా విద్యాధికారి రాధాకృష్ణ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో పాల్గొని విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులతో సమాలోచన చేశారు. పిల్లల భవిష్యత్తు గురించి తల్లిదండ్రులు పిల్లలను ఎప్పటికప్పుడు పరిశీలించి శ్రద్ధ పెట్టి చదివించాలని సూచించారు. టీవీ, సెల్ ఫోన్ ఆడంబరాలకు దూరంగా ఉంచాలని సూచించారు ఏప్రిల్ 3న జరగబోయే పరీక్షలకు సిద్ధంగా తయారు చేసి పంపాలని సూచించారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం అన్ని సబ్జెక్టుల్లో 10 జీపీ సాధించే దిశగా పాఠ్యాంశాల వారిగా బోధించి ప్రోత్సహించాలని సూచించారు. మంచి మార్కులు సాధించే దిశగా ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు. 10 జీపీ సాధించిన విద్యార్థులు ట్రిబుల్ ఐటీ కార్పోరేట్ స్థాయిలో చదువుకునే అవకాశాలు ఉంటాయన్నారు. 10వ తరగతి టర్నింగ్ పాయింట్ అందుకు దీటుగా ప్రతి విద్యార్థి చాలెంజ్‌గా తీసుకొని కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ యాదగిరి, హెచ్ఎం సాంబయ్య, ఎస్ఎంసి చైర్మన్ కర్రి వెంకటేష్, వైస్ చైర్మన్ విద్యార్థులు, తల్లిదండ్రులు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

పుస్తెమట్టెలు అందజేత

నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని నార్లాపూర్ గ్రామానికి చెందిన మిల్దొడ్డి లక్ష్మి-బాబుల కూతురు రేణుక వివాహానికి జెడ్పీటీసీ పంజ విజయ్ కుమార్ పుస్తె మట్టెలను తన అనుచరుల ద్వారా అందజేశారు. పేదింటి ఆడపిల్లలకు పుస్తె మట్టెలు అందజేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నార్లాపూర్ ఉపసర్పంచ్ సంజీవ్, ఎంపీటీసీ రాజిరెడ్డి, నీలం తిరుపతి, జాల పోచయ్య, ఎమ్మార్పీఎస్ శ్రీనివాస్, మధు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



పరీక్ష ప్యాడ్‌ల పంపిణీ



నవతెలంగాణ-సిద్దిపేట

బాలసదనం హాస్టల్ విద్యార్థినీలకు పరీక్షలకు ఉపయోగపడే పరీక్షా ప్యాడ్స్, పెన్నులు అందజేసినట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్క సతీష్ కుమార్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా పరీక్ష ప్యాడ్స్‌తో పాటు పెన్నులు, పౌచులు బాలసదనం విద్యార్థినీలకు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ రమ, నాయకులు అనిల్, సునీల్ కుమార్, ముదిగొండ సురేష్, రోహిత్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

అతి పెద్ద ఆభరణాల షోరూం జోయాలుక్కాస్



- జెడ్పీ చైర్ పర్సన్ రోజా శర్మ, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల

నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట పట్టణంలో అతిపెద్ద నగల షోరూం జోయాలుక్కాస్ అని జెడ్పీ చైర్ పర్సన్ రోజా శర్మ, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల అన్నారు. వరల్డ్స్ ఫేవరెట్ జ్యువెలరీ బ్రాండ్ జోయాలుక్కాస్ షోరూంను జోయాలుక్కాస్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ జాయ్ అలుక్కాస్, సిఇఓ బేబీ జార్జ్, జాన్ పాలతో కలిసి వారు శనివారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రారంభోత్సవ సంబరానికి గుర్తుగా కస్టమర్స్‌కు ఈ నెల 26 వరకు అన్ని రకాల జ్యువెలరీ మజురి ఛార్జీలపై ఫ్లాట్ 50 శాతం తగ్గింపు పొందవచ్చని, ప్రపంచం నలుమూలలు నుంచి సేకరించబడిన విలక్షణమైన, కొత్త కలెక్షన్స్‌ను అన్వేషించడానికి కస్టమర్స్ షోరూంను సందర్శించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు పూర్ణిమ ఎల్లం యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

కోహెడలో మాజీ ఎమ్మెల్యే బొమ్మ వర్ధంతి



నవతెలంగాణ-కోహెడ

మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్, బీజేపీ పార్టీల మండల శాఖ ఆధ్వర్యంలో వేరువేరుగా బొమ్మ వెంకటేశ్వర్లు వర్ధంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. బొమ్మ వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మున్నూరుకాపు సంఘం నియోజకవర్గ కన్వీనర్ గాజుల వెంకటేశ్వర్లు 15 మంది మహిళలకు నిత్యవసర సరకులతో పాటు బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమాలలో వార్డు సభ్యులు బండ జగన్, బొమ్మగాని శివకుమార్, గాజుల రవీందర్, బండారు నరేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు గుగ్గిళ్ల శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ ఖమ్మం రమేష్, నాయకులు రామంచ రాంచంద్రారెడ్డి, కందుకూరి రాములు, బండ సుమన్, మామిడాల కిరణ్, గుంటిపల్లి సుధాకర్, సింగిరెడ్డి పవన్‌రెడ్డి, పిడిశెట్టి రాజు, మాజీ సర్పంచ్ శెట్టి సుధాకర్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు భీంరెడ్డి తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి వేల్పుల వెంకటస్వామి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు చింతకింది శంకర్, సీనియర్ నాయకులు బందెల బాలకిషన్, కాంగ్రెస్ యూత్ మండల అధ్యక్షుడు దూలం శ్రీనివాస్‌గౌడ్, ముంజ తిరుపతి, రాచూరి శ్రీనివాస్, పోలు శ్రీనివాస్, బండారి రవీందర్, వెల్ది రాజిరెడ్డి, మల్యాల తిరుపతిరెడ్డి, పిడిశెట్టి సాయి, ఎండీ అంకుస్, గుడిపాటి లింగారెడ్డి, శ్రీనివాస్, రవి, చిట్యాల రాజయ్య, గాలిపెల్లి ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా చౌడాలమ్మ విగ్రహ ప్రతిష్ఠ మహెూత్సవాలు



నవతెలంగాణ-తొగుట

మండలంలోని వెంకట్రావుపేటలో యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చౌడాలమ్మ విగ్రహ ప్రతిష్టా మహెూత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. శనివారం బియ్యం సుంకిచ్చుట, లింగాలను గంగకు తీసుకువెళ్లడం, రాత్రి లగ్నబోనాల కార్యక్రమం నిర్వహించారు. పాడి పంటలు బాగుండాలని కోరుకున్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పాత్కుల లీలాదేవి వెంకటేశం, లింగాపూర్ గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు తగరం అశోక్ యాదవ్, నాయకులు పాత్కుల వెంకటయ్య, బాలేష్, బాల మల్లు, రాజు, నర్సింలు, అశోక్, పెంటయ్య, యాదవ సంఘము సభ్యులు, కులబంధావులు తదితరులు పాల్గొన్నారు.

మహా చండీయాగానికి హాజరైన ఎమ్మెల్సీ యాదవ రెడ్డి



నవతెలంగాణ-మెదక్‌డెస్క్

కుక్కునూరు పల్లి పరిధిలోని లకుడారం గ్రామంలో మూడు రోజులపాటు నిర్వహించిన పరమేశ్వర నందీశ్వర , శ్రీ సంతాన నాగేంద్ర స్వామి సమేత విగ్రహ ప్రతిష్ట మహా చండీయాగం కార్యక్రమానికి ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి రాష్ట్ర ఫారెస్ట్ కార్పొరేషన్ వంటేరు ప్రతాపరెడ్డి డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి మడుపు భూమ్ రెడ్డి హాజరై దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో మహా చండియాగం నిర్వహించడం గ్రామానికి మండలానికి ఈ జిల్లాకు మంచి జరిగేలా అమ్మవారు ఆశీర్వదించాలని కోరుకున్నారు . యాగంలో 60 మంది దంపతులు మహా చండీయాగం పూజలు నిర్వహించారు, కార్యక్రమంలో రైతు బంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దేవి రవీందర్‌చ, స్థానిక సర్పంచ్ కందూరి కనకవ్వ, ఐలయ్య, ఎన్ఆర్ఈజీఎస్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ కోల సద్గుణ, రవీందర్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ అమరేందర్, మండల పార్టీ అధ్యక్షులు నూనె కుమార్, నాచారం లక్ష్మీ నరసింహ స్వామి టెంపుల్ మాజీ చైర్మన్ కొట్టాల యాదగిరి, సర్పంచులు బచ్చలి మహిపాల్, కోల శ్రీనివాస్, తూమ్ శ్రీకాంత్ రెడ్డి, మెరుగోజు కరుణాకర్ కానుగుల చంద్రం కానుగుల కరుణాకర్ కంకణాల మల్లేశం, లంబ మైసయ్య ఈగ స్వామి మేరుగోజు రమేష్ బచ్చలి రవీందర్ దేవి నర్సింలు దేవి మైపాల్ కోట తిరుపతి గట్టు చంద్రం కొడిత్యాల సంతోష్ గుప్తా నర్సింలు కొత్త బాలకృష్ణ పాల్గొన్నారు.

పెండ్లి ఇంట విషాదం

- కూతురు పెళ్లి చేసిన తెల్లారే తల్లి గుండెపోటుతో మృతి

నవతెలంగాణ-మద్దూరు



కూతురు పెళ్లి చేసిన తెల్లారే తల్లి గుండెపోటుతో మృతి చెందిన సంఘటన మండలంలోని మర్మముల శివారు బంజర గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం బంజర గ్రామానికి చెందిన జంగిలి మల్లేశం స్వరూపలకు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. వీరిలో పెద్ద కూతురు మౌనిక వివాహం శుక్రవారం అంగరంగ వైభవంగా జరిపించారు. తెల్లారి లేచి చూసేసరికి పెళ్లికూతురు తల్లి గుండెపోటుతో మృతి చెంది ఉండడంతో పెళ్లి ఇంట్లో విషాద ఛాయలు అలుముకున్నాయి

రైతుల సంక్షేమానికి కృషి



- డీసీసీబీ డైరెక్టర్ వెంకటయ్య

నవతెలంగాణ-మిరు దొడ్డి

రైతుల సంక్షేమానికి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కృషి చేస్తుందని డీసీసీబీ డైరెక్టర్ వెంకటయ్య అన్నారు. అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రానికి చెందిన రైతు బోయిని లక్ష్మణ్‌కు పీఏసీఎస్ ద్వారా ఐదు లక్షల రుణం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అందజేస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకొని, ఆర్థిక అభివృద్ధి సాధించాలన్నారు. తక్కువ వడ్డీపై రైతులకు రుణాలను పీఏసీఎస్ ద్వారా అందించడం జరుగుతుందని తెలిపారు. రైతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని ఆయన తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీఎసీఎస్ సీఈవో రాజు, పలువురు పాల్గొన్నారు.

స్నేహితురాలుకు అండగా పూర్వ విద్యార్థులు



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని కాశిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన హజిమియా (42) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో ఆ కుటుంబం దీన స్థితిలో కడు పేదరికంలో అతని భార్య గోరిబి, ఇద్దరూ పిల్లలతో జీవనం కొనసాగిస్తుంది. మృతుడి బార్య గోరిబి స్నేహితులు, పదవ తరగతి1997-98 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు శనివారం అమెను కలసి రూ.22 వేలు, బియ్యం నిత్యావసర సరుకులను అందజేశారు.

యూనిట్లు 2, లబ్ధిదారులు 278 మంది



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పురపాలక పరిధిలో మంజూరైన 2 యూనిట్లకు 278 మంది లబ్ధిదారులు మైనార్టీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తులు చేసుకున్నారు. లబ్ధిదారులు ఎక్కువ యూనిట్లు తక్కువగా ఉండడంతో ఇంటర్వ్యూలకు హాజరైన వారిలో నిరాశ నెల కొంది. శనివారం మున్సిపల్ కార్యాలయంలో దుబ్బాక యూనియన్ బ్యాంక్ మేనే జర్ రావి మనోజ్, ఎస్‌బీఐ మేనేజర్ అజయ్ కుమార్ నిర్వహించిన ఇంటర్వ్యూ లకు 150 మంది హాజరయ్యారని కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి తెలిపారు.

పెద్దవాగును ముద్దాడిన గోదావరి జలాలు

నవతెలంగాణ-నంగునూరు

ఆర్థిక బాధలు, ఆత్మహత్యలతో అల్లాడిన తెలంగాణ రైతాంగం కన్నీళ్ళు తుడిచేందుకు సాకారమైన కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు ద్వారా మరో చారిత్రాత్మక జల ఘట్టం అవిష్కృతమైంది. మన నీళ్లు మన బీళ్లను తాకాలనే తెలంగాణ ఉద్యమ ట్యాగ్ లైన్ లక్ష్యం నెరవేరుతుందనడానికి పల్లెపల్లెన పరుగులు పెడుతున్న గోదావరి జలాలే సజీవ సాక్ష్యం. కుండపోత వర్షాలకు మాత్రమే తడిసి ముద్దయ్యే నంగునూరు పెద్ద వాగును కాళేశ్వరం జలాలు స్పృశించడం జల రికార్డుగానే భావించాలి. ఇప్పటిదాకా గోదావరి జలాలు మానేరు వాగు నుంచి వాగుల్లోకి పరుగులు పెట్టే పరిస్థితి ఉండేది. ఇప్పుడేమో కాళేశ్వరం ప్రాజెక్టు సాకారం వల్ల రంగనాయక సాగర్ నుంచి పెద్ద వాగు ద్వారా పదుల సంఖ్యలో గ్రామాల భూములను తడుపుతూ మానేరు రిజర్వాయర్‌లో కలవడం నిజంగా అద్భుత ఘట్టమే. గోదావరి జలాలకు కొత్త నడక నేర్పిన ముఖ్యమంత్రి కేసీఆర్ దీక్షాదక్షతకు రుణపడి ఉంటామని రైతులంతా ఆనందోత్సవాలకు సిద్ధమవుతున్నారు. సిద్దిపేట నియోజకవర్గం నంగునూరు మండలంలోని పెద్ద వాగును గోదారమ్మ మండుటెండల్లో ముద్దాడి పరవళ్లు తొక్కుతుంది.. సీఎం కేసీఆర్ మంత్రి హరీశ్‌రావు నాయకత్వం సాగు నీటి రంగానికే ఆదర్శంగా నిలిచిన ఘట్టాలు ఎన్నో.. సాగు నీటికి.. నదికే కొత్త నడక నేర్పిన చరిత్ర సీఎం కేసీఆర్.. బీఆర్ఎస్ ప్రభుత్వానిది.. నాడు సాగు నీరు లేక అల్లాడిన ప్రాంతం.. సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు ముందు చూపుతో ఘనపూర్, అక్కెనపల్లి చెక్ డ్యామ్‌లను నిర్మించి నేడు కాళేశ్వరం జలా ఫలాలు అందాయి. అందుకు నిదర్శనం పెద్దవాగు సాక్ష్యం.



5 చెక్ డ్యామ్‌లు, 5 వేల ఎకరాలు సాగు నీటి జలకళ

నంగునూరు మండలంలోని పెద్దవాగుపై 9 చెక్ డ్యాములు కలవు. ప్రస్తుతం రంగనాయక సాగర్ కుడి కాలువ నీటితో ఐదవ చెక్ డ్యాం అయినా పెద్దోళ్ల బావి చెక్ డ్యామ్‌లోకి ప్రస్తుతం నీరు నాగరాజు పల్లి చౌటచెరువు మత్తడి దూకి పెద్దోళ్ల బావి చెక్ డ్యాం పై భాగంలోకి నీరు వచ్చి చేరుచున్నది. ఈ చెక్ డ్యాం నిండిన తర్వాత దిగువ గల మరో నాలుగు చెక్ డ్యాములు నిండి 1200 ఎకరాలకు నీరు అందించ గలుగుతారు. వాగు అవతలి గ్రామాలకు దాదాపు 5వేల ఎకరాలు ఆయకట్టుకు నీరు అందించడం జరుగుతుంది. భూగర్భ జలాల ద్వారా మరో 1200 ఎకరాల ఆయకట్టు లబ్ధి చేకూరుతుంది. నంగునూరు మండలంలోని 25 చెరువులు కుంటలు, ఐదు చెక్ డ్యాములు రంగనాయక సాగర్ కుడి కాలువ ద్వారా నీరు నింపడం జరిగింది. ఇందులో ఐదు చెక్ డ్యాములు, ఐదు చెరువులు మత్తడి దుంకుతున్నాయి. గతంలో పెద్ద వాగులోకి నీరు చిట్యాలనాల, దొమ్మాట నాలా రెండు నాళాలు అర్జున్ పట్ల, ఆకునూరు మధ్యలో కలిసి పెద్ద వాగుగా ఏర్పడి శనిగరంలో కలిసి శనిగరం నుంచి లోయర్ మానేరు ద్వారా గోదావరిలోకి నీరు అందేవి ఇప్పటిదాకా మానేరు నుంచి వాగుల్లోకి గోదావరి జలాలు. ఇకపై వాగుల్లో నుంచి మానేరు రిజర్వాయర్‌కు కాళేశ్వరం జలాలు కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గోదావరి నీరే పెద్ద వాగుకి సుమారు 390 మీటర్లు లిఫ్టు ద్వారా పెద్దవాగులోకి నీళ్లు వచ్చి చేరుచున్నవి.





> జల పరవళ్లు... జల జాతర... రంగనాయక రిజర్వా యర్ నుంచి పరుగులు పెట్టిన గోదారమ్మ. సీఎం కేసీఆర్ ముందుచూపు.. మంత్రి హరీశ్‌రావు సంకల్పంతో నిండుకుండలుగా చెక్ డ్యాములు గంగమ్మకు జల జాతర చేసేందుకు సంబరాలకు సిద్ధమైన రైతులు.

త్వరలో రైతులతో కల్సి జల జాతర

- జన్మ చరితార్థం అయిన సంతృప్తి ఉంది.
- ఆనందం వ్యక్తం చేసిన మంత్రి హరీష్ రావు

అభివృద్ధి అంటే గొప్ప తృప్తి మనం చేసిన పనిలో సార్థకత వచ్చినప్పుడు అని.. అంతటి గొప్ప సంతృప్తి ఈ రోజు కనపడుతుంది.. అదే కాళేశ్వరం జలాలు కలలో కూడా చూస్తామా లేదా అన్న నానుడి నుంచి నేడు కళ్ళ ముందు సజీవ సాక్ష్యం నిలిచింది. నాడు ముందు చూపుతో సీఎం చెక్ డ్యామ్ నిర్మించడం నేడు కాళేశ్వర జలాలతో సఫలం అయింది. నేడు రైతు కళ్ళల్లో కాళేశ్వర జలాలతో చెరువు చెక్ డ్యామ్‌లు జల కళతో విరాజిల్లుతున్నాయి. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్‌కు రైతుల పక్షాన ధన్యవాదాలు. త్వరలోనే పెద్ద వాగుపై రైతులతో కల్సి జల జాతర నీళ్ల పండుగ సంబరంగా ఉత్సవంగా చేస్తామని మంత్రి చెప్పారు.

ఇది గొప్ప చారిత్రత్మకం

మండుటెండల్లో నిండు కుండల్లా చెరువు చెక్ డ్యామ్‌లు పరవళ్ల తొక్కడం ఒక చరిత్ర అని, ఇది సీఎం కేసీఆర్ ప్రభుత్వ పనికి గొప్ప నిదర్శనమని అన్నారు.

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సమావేశాలను జయప్రదం చేయాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాటికొండ రవి

నవతెలంగాణ-సిద్దిపేట

భారత విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ సమావేశాలు 2023 ఏప్రిల్ 4,5,6 రోజులలో సిద్దిపేట జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నామని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాటికొండ రవి తెలిపారు. సిద్దిపేట జిల్లా కార్యాలయంలో శనివారం రాష్ట్ర కమిటీ సమావేశాల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ సమావేశాలకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రాష్ట్ర కమిటి సభ్యులు 200 మంది హాజరవుతారన్నారు. ఈ సమావేశాలను జయప్రదం చేయడానికి సహాయ సహకారాలు అందించాలని విద్యావేత్తలకు విజ్ఞప్తి చేశారు. 1970 సంవత్సరంలో అధ్యయనం- పోరాటం నినాదంతో, శాస్త్రీయ విద్యా విధానం కోసం నాటి నుంచి నేటి వరకు విద్యారంగ సమస్యలపై సమరశీల ఉద్యమాలు నిర్వహిస్తున్న సంఘం ఎస్ఎఫ్ఐ అని అన్నారు. విద్యా వ్యాపారీకరణ, ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా పోరాడుతుందనీ, దేశ రక్షణ కొరకు విచ్ఛిన్నకర శక్తులకు వ్యతిరేకంగా నిరంతరం కృషి చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై దేశవ్యాప్తంగా గలమెత్తి



విద్యార్థులను చైతన్య పరుస్తూ ఉద్యమిస్తున్న ఏకైక సంఘమన్నారు. దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తూ, విద్యను కాషాయకరణ చేసే దిశగా అడుగులు వేస్తుందన్నారు. బీజేపీ ప్రభుత్వం నూతన విద్యా విధానం పేరుతో విద్యను కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పడం కోసం ఈ విద్యారంగాన్ని సమూలంగా మార్చే ప్రయత్నం చేస్తుందన్నారు. విదేశీ యూనివర్సిటీలను ప్రోత్సహిస్తూ రెడ్ కార్పెట్ పరుస్తూ వాటిని ఆహ్వానిస్తూ, పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే కుట్ర మరింత వేగవంతం చేస్తుందన్నారు. రాష్ట్రంలో విద్యార్థులు అనేక సమస్యలతో సతమతమవుతున్న ప్రభుత్వం మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. గత మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్, ఫీజు రీయంబర్స్ మెంట్ విడుదల చేయకుండా, విద్యార్థులను ఉన్నత చదువులకు వెళ్లకుండా అడ్డుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేస్తామని చెబుతూ, ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలకు ఇష్టానుసారంగా అనుమతులు ఇస్తుందన్నారు. ప్రభుత్వ విద్యను ప్రైవేటీకరణ చేసే దిశగా పాలకులు వ్యవహరిస్తున్నారన్నారు. ఇప్పటికే దేశంలో, రాష్ట్రంలో ప్రభుత్వాలు తీసుకొస్తున్న విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. రాష్ట్ర కమిటి సమావేశాలు సిద్దిపేటలో నిర్వహించాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించిందని, ఈ సమావేశాలను జయప్రదానికి విద్యావేత్తలు, మేధావులు, విద్యాసంస్థల యాజమాన్యం, శ్రేయోభిలాషులు తమవంతుగా ఆర్థిక హార్దిక సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షకార్యదర్శులు రెడ్డమైన అరవింద్, దాసరి ప్రశాంత్, జిల్లా ఉపాధ్యక్షుడు ఆముదాల రంజిత్ రెడ్డి, జిల్లా సహాయకార్యదర్శులు కరోళ్ల నవీన్, నాచారపు శేఖర్, చెప్యాల సంతోష్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

జనరల్ బాడీ సమావేశానికి రారు.. సమస్యలు పరిష్కరించరా..

- మిషన్ భగీరథ, వైద్యా, రెవిన్యూ అధికారులపై ప్రజా ప్రతినిధుల ఆగ్రహం

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

ప్రజా సమస్యలపై నిర్వహించే జనరల్ బాడీ సమావేశానికి డివిజన్ స్థాయి అధికారులు రాకపోవడం ప్రజా సమస్యల పరిష్కారానికి సమస్యలు తలెత్తుతున్నాయని సర్పంచులు ఎంపీటీసీలు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం హుస్నాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ లకావత్ మానస సమావేశాన్ని ప్రారంభించారు. మిషన్ భగీరథ ఏఈ మమతను తాగునీటి సమస్యలపై నిలదీశారు. డీఈ జనరల్ బాడీ సమావేశానికి రారు.. గ్రామాలలో మిషన్ భగీరథ నీటి సరఫరా సమస్యలు పరిష్కారం చేయరా... ఆఫీసులో ఉండి సమావేశానికి రాకపోవడమేంటని.. ఎన్ని రోజులు తప్పించుకొని తిరుగుతారని మండిపడ్డారు. వచ్చేది ఎండ కాలం తాగునీటి కోసం ప్రజలు రోడ్డు ఎక్కక ముందే సమస్యలు లేకుండా చేయాలని ఎంపీపీని డీఈకి ఫోన్ చేసిన రావడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిధులు లేకపోతే ఇస్తానని, పనులు చేయకపోతే ఎలా అని ఏఈ మమతపై ఆగ్రహం చేశారు. ఉద్యానవన అధికారులు ఆయిల్ ఫామ్‌పై గ్రామాల్లో అవగాహన కల్పించడం లేదని ఎంపీటీసీ శ్రీనివాస్ ప్రశ్నించారు. రెవిన్యూ అధికారులు భూ సమస్యలను, కొత్త రేషన్ కార్డులు సంవత్సరాలు గడిచినా ఇవ్వడం లేదని తహసీల్దార్ ఉన్నిసా బేగంపై మండిపడ్డారు. భూ సమస్యలను పరిష్కరిస్తామని కొత్త రేషన్ కార్డులు పై అధికారులే ఇవ్వాలని తెలిపారు. గ్రామాలలో ప్రజలకు బిపి, షుగర్ గోలీలు అందడం లేదని వైద్యాధికారులను నిలదీశారు. హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు ఉన్నా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహ వ్యక్తం చేశారు. సర్పంచ్‌ను స్వయంగా పేషెంట్‌ను తీసుకొస్తే రెండు గంటలు పట్టించుకోలేదని, పైగా నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులు స్వయంగా వస్తే సేవలు అందించని వారు ప్రజలకు ఏమి వైద్య సేవలు అందిస్తారని నిలదీశారు. వైద్యాధికారుల తీరు మార్చుకోవాలని, అధికారుల ప్రవర్తనతో రోగులను ఆస్పత్రికి వచ్చేలా చూసుకోవాలని ఎంపీపీ సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ రజిని తిరుపతి రెడ్డి, తహశీల్దార్ ఉనిషా బేగం, ఎంపీడీవో కుమారస్వామి వివిధ శాఖల అధికారులు సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



ప్రజా సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్సీ డా. వంటేరు యాదవ రెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి



నవతెలంగాణ-మర్కుక్

ప్రజా సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్సీ డా. వంటేరు యాదవ రెడ్డి, ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డిలు అన్నారు. మండలంలోని పాతూరు గ్రామానికి చెందిన పుల్లే సత్తయ్య కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మృతుడు పుల్లే సత్తయ్యకు బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉన్నందున పార్టీ నుంచి రూ. 2 లక్షల ప్రమాద బీమా చెక్కును బీఆర్ఎస్ మండలాధ్యక్షులు మర్కుక్ కర్ణాకర్ రెడ్డి, జెడ్పీటీసీ మంగమ్మ రామచంద్రం యాదవ్, ఎంపీపీ పాండు గౌడ్,వైస్ ఎంపీపీ బాల్ రెడ్డితో కలసి వారు మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధితుల కుటుంబాలను ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ప్రమాద బీమా తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ పథకాల మాదిరిగానే దేశానికి దిక్సూచి మారిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉప్పరి అరుణ నర్సింలు, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మల్లేశ్ ముదిరాజ్, మర్కుక్ మండల బీసీ సెల్ ఉపాధ్యక్షులు కృష్ణ, సీనియర్ నాయకులు శివా రెడ్డి, కనకయ్య, కృష్ణ, కుమార్, రమేష్, కర్ణాకర్ యువజన విభాగం అధ్యక్షులు కుమార్, స్వామి, బలరాం, ప్రశాంత్ కార్యకర్తలు తదితరులున్నారు.

వాడి వేడిగా సిద్దిపేట అర్బన్ మండల సర్వసభ సమావేశం

- గృహ నిర్మాణాలపై చర్చ
- సమస్యలపై అధికారులను నిలదీసిన సర్పంచులు

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

సిద్దిపేట మండలం కార్యాలయంలో శనివారం జరిగిన అర్బన్ మండల సర్వసభ్య సమావేశం వాడి వేడిగా కొనసాగింది. గత సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకువచ్చిన సమస్యల సైతం పరిష్కరించకపోవడంతో ప్రజా ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఈ సమావేశంలో మాట్లాడుతూ టీఎస్ బీపాస్ ద్వారా కాకుండా మీ సేవ ద్వారా సేవలందించాలని కోరారు. టీఎస్ బీపాస్‌తో ఎక్కువ డబ్బులు కట్టాల్సి వస్తుందని అదే మీ సేవ ద్వారా తక్కువ ఖర్చు అవుతుందని గుర్తు చేశారు. గ్రామాలలో నివసించే ప్రజలు గృహ నిర్మాణాల అనుమతి కోసం అధికారులచే సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. గ్రామకంఠం నిర్మాణాలపై సమస్యలు పరిష్కరించే దిశగా అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. గ్రామ పంచాయతీలకు తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ నుంచి సెంట్రల్ ఫైనాన్స్ నుంచి ఎలాంటి నిధులు రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. గ్రామపంచాయతీ సఫాయి వర్కర్లకు మూడు నెలల నుంచి జీతాలు చెల్లించకపోవడంతో విధుల్లోకి రాలేకపోతున్నారని వాపోయారు. కరెంట్ బిల్లులు కట్టలేక ఇబ్బంది పడుతున్నామని తెలిపారు. అంతేకాకుండా గత కొన్ని రోజుల నుంచి లైన్ మెన్‌ల కొరత, మిషన్ భగీరథ పైప్ లైన్ ఇబ్బంది ఉందన్నారు.



అనంతరం ఎంపీపీ సవిత ప్రవీణ్ రెడ్డి, ఎంపీడీవో సమ్మిరెడ్డి సభ దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు జీడిపల్లి కమలాకర్ రావు, ఎంపీటీసీల ఫోరమ్ అధ్యక్షులు శ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



కూరగాయల మార్కెట్ తైబజార్ వేలం రద్దు



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పురపాలిక కేంద్రంలోని కూరగాయల మార్కెట్ (శనివారం అంగడి)కి సంబంధించిన తైబాజార్ వేలం రద్దు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి తెలిపారు. శనివారం చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి అధ్యక్షతన మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన కూరగాయల తైబాజార్ వేలంపాటలో రూ.15 లక్షల కంటే తక్కువ వేలం పాటను పాడడంతో రద్దు చేసినట్లు త్వరలోనే మరోసారి తిరిగి వేలం పాట నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశలంలో కో ఆప్షన్ సభ్యుడు ఆసిఫ్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు గన్నె భూమిరెడ్డి, పలువురు పాల్గొన్నారు.

పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండలం కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ గుడి నిర్మాణ కమిటీతో కలిసి జై భీమ్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో నూతన గుడి నిర్మాణంలో భాగంగా శనివారం రాతి గడప నిర్మించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బుద్ధ వెంకటయ్య బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పనుగట్ల శ్రీనివాస్ గౌడ్, ఎంపీటీసీ కవిత శ్రీనివాస్ రెడ్డి, కో ఆప్షన్ ఎక్బాల్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బుద్ధ నాగరాజు, మాజీ సర్పంచులు బుద్ధ జ్యోతి మహేందర్, కొంపెల్లి కరుణాకర్, నాయకులు కొంపెల్లి శ్రీనివాస్, వార్డు సభ్యులు మచ్చ గణేష్, మచ్చ పుష్ప బిక్షపతి, బీఆర్ఎస్ గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు గడ్డం స్వప్నకనకయ్య, నిర్మాణ కమిటి నాయకులు, మచ్చ చంద్రయ్య, పంగిడి యాదయ్య, మచ్చ యాదయ్య, గడ్డం నాగయ్య, గడ్డం మల్లేశం, గడ్డం నర్సింలు, దార మైసయ్య, కమిటీ గౌరవ అధ్యక్షులు మచ్చ మహేష్ కుమార్, తుర్కపల్లి రాజు, తదితరులు పాల్గొన్నారు.

బుస్సాపూర్ పాడి రైతుకు విజయ డైరీ చెక్కు అందజేత

నవతెలంగాణ- సిద్దిపేటరూరల్

మండల పరిధిలోని బుస్సాపూర్ గ్రామానికి చెందిన పాడి రైతు గువ్వల నరసింహులు లక్ష్మీ కూతురు అనిత వివాహానికి సిద్దిపేట విజయ డైరీ తరపున పుస్తె మట్టెల కోసం కేటాయించిన రూ.5 వేల చెక్కును డిప్యూటీ డైరెక్టర్, అసోసియేష్ చైర్మన్, మేనేజర్ ఆదేశాలనుసారంగా సొసైటీ అధ్యక్షులు మహేష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ మురళీ కృష్ణ , సూపర్వైజర్లు సుమన్, రాజేష్, ల్యాబ్ అసిస్టెంట్ నవీన్ రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం



నవ తెలంగాణ - సిద్దిపేట

పట్టణంలోని 23 వార్డుకు చెందిన మంతురి మల్లమ్మ (85) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా, మల్లమ్మ కుటుంభ సభ్యులను పరామర్శించి, 5000 ఆర్థిక సాయం అందించినట్లు కౌన్సిలర్ నాయకం లక్ష్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు పబ్బోజి దయాకర్, మహిళ విభాగం టిఆర్ఎస్ అధ్యక్షురాలు మంతురి సత్తమ్మ, పద్మ, భాగ్య, తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు అన్నదానం



నవ తెలంగాణ - సిద్దిపేట

వాసవీక్లబ్ రీజియన్ చైర్మన్ పుల్లూరు శివ కుమార్ - వనితా క్లబ్ మాజీ అధ్యక్షురాలు పుల్లూరు నాగరాణిల కూతురు భవ్య శ్రీ పుట్టినరోజు సందర్భంగా పట్టణ నిరాశ్రయుల ఆశ్రమంలో అన్నదానం చేసినట్లు వనిత క్లబ్ అధ్యక్షురాలు తోడుపునూరి కృష్ణవేణి తెలిపారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ రీజియన్ చైర్మన్ పుల్లూరు శివ కుమార్- పుల్లూరు నాగరాణి, క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ పుల్లూరు శశాంక్, పుల్లూరు శోభారాణి , కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని పాములపర్తి గ్రామానికి చెందిన లెంకల బాలు (32) ఇటివల మృతి చెందాడు. శనివారం బీఆర్ఎస్ బీసీ సెల్ మర్కుక్ మండలాధ్యక్షులు మేకల కనకయ్య ముదిరాజ్ భాదిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. రూ. 5 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ యూత్ అధ్యక్షులు మురళి టిఆర్ఎస్, బీసి సెల్ ఉపాధ్యక్షులు అజయ్ పటేల్,నాయకులు నర్సింలు, కొట్టాల మహేష్ తదితరులున్నారు.

పరీక్షా కేంద్రాలను పరిశీలించిన అబ్జర్వర్

నవ తెలంగాణ-దుబ్బాక

దుబ్బాకలో కొనసాగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను ఇంటర్ బోర్డు అబ్జర్వర్స్ పరిశీలించారు.దుబ్బాక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్షల్ని నిర్వహిస్తున్న తీరు,విద్యార్థులు పరీక్షలు రాసేందుకు వీలుగా చేసిన ఏర్పాట్ల పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు.కాగా ప్రభుత్వ జూనియర్, ఎస్ ఆర్,జూనియర్ వాగ్దేవి జూనియర్ కళాశాలల్లో ఏర్పాటుచేసిన పరీక్ష కేంద్రాల్లో శనివారం జరిగిన పరీక్షలకు 634 మంది విద్యార్థులు హాజరుకాగా 32 మంది గైర్హాజరయ్యారు.

తెలంగాణ గురుకుల ప్రవేశ పరీక్ష దరఖాస్తు తేదీ పొడిగింపు



నవతెలంగాణ-తొగుట

తెలంగాణ గురుకుల ప్రవేశ పరీక్ష దరఖాస్తు తేదీ పొడగించదమైందని ప్రిన్సిపాల్ మెర్సీ వరుదీని తెలిపారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఐదవ తరగతి గురు కుల ప్రవేశ పరీక్ష దరఖాస్తు 20 వతేది వరకు పొడి గించినట్లు తెలిపారు.తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల(రాంపూర్) తొగుట దరఖాస్తు చేసుకునే విద్యార్థులు ప్రస్తుతం నాలు గవ తరగతి చదువుతున్న వారు అర్హులని అన్నా రు.ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 23న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉంటుందని తెలిపారు.

ఆడబిడ్డ పెండ్లికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-చేర్యాల

మండల పరిధిలోని నాగపురి గ్రామానికి చెందిన పాశం మల్లేశం రాజేశ్వరి దంపతుల కుమార్తె వివాహానికి ఎంపీపీ ఉల్లంపల్లి కర్ణాకర్ శనివారం రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం మండల పరిధిలోని శభాష్ గూడెం గ్రామంలో నిర్మించ తలపెట్టిన రేణుక ఎల్లమ్మ దేవాలయ నిర్మాణానికి ఎంపీపీ కర్ణాకర్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో శభాష్ గూడెం సర్పంచ్ బొడ్డు స్వప్న, నాగపురి సర్పంచ్ బండమీద సంతోషి-కర్ణాకర్, బీఆర్ఎస్ నాగపురి గ్రామ అధ్యక్షుడు భీమరాజు, నల్ల పోచమ్మ దేవస్థానం చైర్మన్ డబ్బా సత్యనారాయణ, వైస్ చైర్మన్ నర్సింహులు, యూత్ అధ్యక్షుడు స్వామి, నాయకులు సత్యం, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీలో కేటీఆర్‌ను బర్తరఫ్ చేయాలి

- మిలియన్ మార్చ్ మాదిరిగా నిరుద్యోగ మార్చ్ చేస్తాం
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్



నవ తెలంగాణ - సిద్దిపేట

టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ విషయంలో సీఎం కేసీఆర్ స్పందించాలని, కేటీఆర్ నిర్లక్ష్యం మూలంగానే పేపర్ లీకేజీ అయ్యిందని, కేటీఆర్‌ను బర్తరఫ్ చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ డిమాండ్ చేశారు. సిద్దిపేట పట్టణంలో జరిగిన ఓ వివాహ వేడుకకు హాజరైన ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆయన కుటుంబం బరితెగించి ఉన్నారు. పేపర్ లీకేజీ సీఎం ఓ కార్యాలయంలో నుండి జరిగింది. పదవి విరమణ పొందిన ఓ వ్యక్తి గతంలో సింగరేణి పేపర్ లీకేజీ లో ముఖ్య కారకుడని, అతనే టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీలో కారకూడని అన్నారు. టీఎస్పీఎస్సీ కమిటీని ఓ ముగ్గురు వ్యక్తులు నియమించారని, వారి ఆధ్వర్యంలోనే పేపర్ లీకేజీ జరిగిందని అన్నారు. పోలీసులు అధికారి విచారణ జరిపి ,లీకేజీ చేసిన వారుని బెదిరించాడనీ, అమాయక అమ్మాయి ని బలి చేస్తున్నారని, కొంతమంది కారకులను అరెస్టు చేశారని అన్నారు. ముఖ్యమంత్రి స్పందించాలి కానీ కొడుకు స్పందింసిస్తున్నాడు, మంత్రి వర్గం ను తీసేసి తండ్రి కొడుకులు ఉండి పాలన చేయాలనీ అన్నారు. పేపర్ లీకేజీ ల కేటీఆర్ ను భర్తీ చేయాలని, సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరపాలనీ, పరీక్ష రాసిన నిరుద్యోగులకు లక్ష రూపాయల భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో బిజెపి తెలంగాణ కోసం మిలియన్ మర్చ్ చేసిందని ఇప్పుడు నిరుద్యోగ మార్చ్ చేస్తామని అన్నారు. రాజశేఖర్ బిజెపి వ్యక్తిని అంటున్నారని, అతను ఇ న్ని రోజులు పనిచేస్తుంటే ఏమి చేశారని ప్రశ్నించారు. రేణుక అమ్మాయి అన్న టిఆర్ఎస్ నాయకుడు అని, తల్లి సర్పంచ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, నాయకులు విద్యాసాగర్, వేణు, మల్లేశం, వెంకటేశం ,తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే బొమ్మ వెంకన్న సేవలు చిరస్మరణీయం



నవ తెలంగాణ హుస్నాబాద్ రూరల్

మాజీ ఎమ్మెల్యే బొమ్మ వెంకన్న సేవలు చిరస్మరణీయమని టీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ, వైఎస్ఆర్ సీపీ పార్టీ నాయకులు కొనియాడారు. శనివారం హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఇందుర్తి మాజీ ఎమ్మెల్యే వెంకన్న నాలుగవ వర్ధంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ ఆకుల రజిత వెంకన్న, వైస్ చైర్మన్ అయిలేని అనితారెడ్డి,సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మాజీ సర్పంచ్ కేడం లింగమూర్తి, మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, కౌన్సిలర్లు చిత్తారి పద్మ, కోమటి స్వర్ణలత సత్యనారాయణ, దొడ్డి శ్రీనివాస్, భూక్య సరోజన, పున్న లావణ్య, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎం.డీ. అన్వర్, మాజీ మర్కెట్ కమీటీ వైస్ చైర్మన్ ఎం.డీ. హసన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బంక చందు, వెన్న రాజు, బూరుగు కిష్టస్వామి, గొర్ల వెంకన్న, సాగర్ యాదవ్, బూరుగు సతీశ్ , సిపిఐ నాయకులు కోహెడ కొమురయ్య, వైఎస్సార్ పార్టీ నాయకులు అయిలేని మల్లిఖార్జున్ రెడ్డి, ఎక్సైజ్ డిఎస్ పి అయిలేని శ్రీనివాస్ రెడ్డి, స్ఫూర్తి అసోసియేషన్ అధ్యక్షుడు పందిల్ల శంకర్,బిజెపి నాయకులు గుర్రాల లక్ష్మారెడ్డి, కో-కన్వీనర్ జనగామ వేణ గోపాల్, బిజెపి కిసాన్ సంఘ్ జిల్లా ఉపాధ్యక్షుడు కవ్వ వేణుగోపాల్ రేడ్డి,బిజెపి నాయకులు కొత్తపల్లి అశోక్, తరగరపు లక్ష్మణ్, పోలోజు రవీందరాచారి, మహేష్కర్, భీమేశ్వర్, జున్నోజు శ్రీకాంత్, గుగులోతు సుధాకర్, చెరకు సంపత్, చొక్కం గణేశ్,బైరి శ్రీనివాస్ యాదవ్,గుగులోతు రాజునాయక్, రైనా నాయక్, మైల కొమురయ్య,గడిపే సింగరి,, భీక్యానాయక్, మైదంశెట్టి వీరన్న, పున్న రంజిత్, మహిళా నాయకురాలు పచ్చిమట్ల రాధ,భోనగిరి రజిత, గడిపే రమ, కమలమ్మ, వైశ్యసంఘం నాయకులు కొండ్ల రాజు,న్యాయవాది సుంకే రాజశేఖర్,తదితరులు పాలుగొన్నారు.

బెజ్జంకి ఎస్ఐగా ప్రవీణ్‌రాజ్



నవతెలంగాణ-బెజ్జంకి

మండల నూతన ఎస్ఐగా ప్రవీణ్ రాజ్ శనివారం పోలిస్ స్టేషన్‌లో బాధ్యతలు చేపట్టారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కమిషనరేట్ వీఆర్ నుండి బెజ్జంకి ఠాణా ఎస్ఐగా ప్రవీణ్ రాజ్ బదిలీపై వచ్చారు. గత ఎస్ఐగా విధులు నిర్వర్తించిన నరేశ్ రెడ్డి దీర్ఘకాలిక సెలవులో వెళ్లడంతో గత నెల రోజులుగా హెడ్ కానిస్టేబుల్ శంకరయ్య ఇంచార్జీగా వ్యవహరిస్తూ ఠాణా బాధ్యతలు నిర్వర్తించారు.

యువత స్వయం ఉపాధితో ఎదగాలి



నవ తెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ లో తెలంగాణ రాష్ట్ర ఆటవి అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి తో కలిసి ఆర్ ఫైన్ ఆర్ట్స్ స్టూడియోను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత స్వయం ఉపాధితో ఎదగాలని యువకుడు చిలముల రవీందర్ ఆర్ ఫైన్ ఆర్ట్స్ స్టూడియోను ఏర్పాటుచేయడం అభినందనీయం నిరుద్యోగ యువత ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా వ్యాపార రంగాలలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు మెట్టయ్య, బాలేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మృతి చెందిన భయత కుటుంబాలకు ఆర్థిక సాయం



నవతెలంగాణ మిరుదొడ్డి

మిరుదొడ్డి మండల కేంద్రం లో మెదక్ ఎంపీ, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు మిరుదొడ్డి మండల కేంద్రం లో ఇటీవల అనారోగ్యంతో మరణించిన పలు కుటుంబాలకు టిఆర్ఎస్ నాయకులు పరమార్శించి ఆర్థిక సహాయం, బియ్యం అందజేశారు. మిరుదొడ్డి మండల కేంద్రానికి ఇటీవల మరణించిన దొందడి రాములు కుటుంబానికి క్వింటాల్ బియ్యాన్ని తోట అంజి రెడ్డి,తోట కమలాకర్ రెడ్డి,చల్లురి మల్లేశం,ధర్మారం బాబు, సహాయం తో అందజేయడం జరిగింది, అలాగే ఎల్లగౌని అంజయ్య కుటంబానికి 5 వేల రూపాయలను అంద జేయడం జరిగింది. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తోట అంజిరెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చల్లురి మల్లేశం, అధ్యక్షులు ధర్మారం బాబు, మాజీ ఎంపీటీసీలు గొట్టం భైరయ్య, దారా స్వామి,కుర్మా సంఘం అధ్యక్షులు పెద్దకుర్మ భిక్షపతి, గౌడ సంఘం అధ్యక్షులు నేరండ్ల పర్శరాములు, ఉప సర్పంచ్ కనకయ్య, వార్డ్ మెంబర్లు మొగుళ్ల స్వామి, మద్దెల చంద్రం,మాజీ వార్డ్ మెంబర్ యాదకృష్ణ, ఎలుముల స్వామి,కాస కిష్టయ్య,గొట్టం నర్సిములు, సిరినేని వెంకటయ్య, సత్తు నరేందర్, గొట్టం స్వామి, చెన్నై లచ్చయ్య పాల్గొన్నారు.

టీఎస్పీఎస్సీ ప్రశ్నాపత్రాల లీకేజీపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి



నవ తెలంగాణ - సిద్దిపేట

టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజ్ ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఘటనపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, జరిగిన సంఘటనకు బాధ్యత వహిస్తూ మంత్రి కేటీఆర్ రాజీనామా చేయాలని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు దూది శ్రీకాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. టిఎస్పిఎస్సి పేపర్ లీకేజీ ఘటనపై శనివారం పార్టీ పిలుపు మేరకు బిజెపి శ్రేణులు పాత బస్టాండ్ సర్కిల్ వద్ద రోడ్డుపై బైఠాయించి, నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు రూ. లక్ష చొప్పున నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. కెసిఆర్ ప్రభుత్వ హాయంలో రాష్ట్రం అన్ని రంగాల విఫలమైందని, అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. గ్రూప్ వన్ ప్రాథమిక ప్రశ్నా పత్రాన్ని లీక్ చేసి లక్షల మంది విద్యార్థుల ఉసురుపోసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేపర్ లీక్ పై పెద్ద ఎత్తున రగడ జరుగుతున్నా ప్రభుత్వం ఉదాసీనంగా ఉండడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి పేపర్ లీక్ వ్యవహారంపై తక్షణమే స్పందించి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ పార్టీ పనిచేస్తుందని విమర్శించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెప్పడం ఖాయమని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయులు భారతీయ జనతా పార్టీకి మద్దతు పలికి పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించడం రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి గెలుపుకు శుభ సూచిక అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీకి భారతీయ జనతా పార్టీ ప్రత్యామ్నాయమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అంబటి బాలేష్ గౌడ్, బూరుగు సురేష్ గౌడ్, కోడూరి నరేష్, ఉడత మల్లేశం, తొడుపునూరి వెంకటేశం, వెంకట్, వీరచరీ, విద్యాసాగర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రమేష్, మధుసూధన్, మనోహర్ యాదవ్, రవీందర్ రెడ్డి, వెంకట్, దినేష్, శ్రీనివాస్, అరుణ రెడ్డి, పద్మ, సుగుణ, లక్ష్మి పాల్గొన్నారు.

కేసులలో శిక్షల శాతం పెంచాలి

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

ఫోక్సో, జువినల్, క్రైమ్ అగైనెస్ట్ ఉమెన్ కేసులలో శిక్షల శాతం పెంచాలని అడిషనల్ డీసీపీ అడ్మిన్ మహేందర్ అన్నారు. శనివారం ఆయన సీపీ శ్వేత ఆదేశాల మేరకు క్రైమ్ అగైనెస్ట్ ఉమెన్, ఫోక్సో, కేసులలో శిక్షల శాతం పెంచడం తదితర అంశాలపై పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓలు, కోర్టు డ్యూటీ అధికారులకు సీపీ ఆఫీస్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క కోర్టు కానిస్టేబుల్ కోర్టు క్యాలెండర్ తయారు చేసుకోవాలని, కోర్టుల వారిగా కోర్టు క్యాలెండర్ తయారు చేయాలని తెలిపారు. ఫోక్సో, ఎస్సీ ఎస్టీ, గ్రేవ్ కేసులలో సంబంధిత సాక్షులను కోర్టులో సాక్ష్యం చెప్పే విధంగా మోటివేట్ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సీసీఆర్‌బీ సీఐ గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

20న ఉగాది కవి సమ్మేళనం

నవతెలంగాణ-సిద్దిపేట

సోమవారం సాయంత్రం నాలుగు గంటలకు స్థానిక ప్రెస్ క్లబ్‌లో సిద్ధిపేట జిల్లా రచయితల సంఘం (సిరసం), శ్రీ వాణీ సాహిత్య పరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో శోభకృత్ ఉగాది కవి సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు ఆయా సంస్థల అధ్యక్షులు అమ్మన చంద్రారెడ్డి ,పెందోట వెంకటేశ్వర్లు తెలిపారు. కవులు, రచయితలు, సాహిత్యాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

గురుకుల 5వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తు గడువు పొడగింపు

నవతెలంగాణ-ములుగు

తెలంగాణ గురుకులాల్లో 5వ తరగతి అడ్మిషన్లకు నిర్వహించనున్న ప్రవేశ పరీక్ష దరఖాస్తు గడువును ఈనెల 20వ తేదీ వరకు పెంచినట్లు సిద్దిపేట జిల్లా ములుగు సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ పి కల్పన తెలిపారు. దరఖాస్తు గడువు ఈనెల 16వ తేదీ వరకు ఉండగా దానిని ఈనెల 20వ తేదీ వరకు పొడిగించినట్లు ఆమె తెలిపారు ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఐదవ తరగతి ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 23వ తేదీ ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్దేశించిన పరీక్షా కేంద్రాల్లో జరుగుతుందని ఆసక్తి గల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు.

మార్కెట్ చైర్మన్‌ను సన్మానించిన ఎంపీపీ

నవ తెలంగాణ హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన ఎడబొయిన రజిని తిరుపతిరెడ్డిని శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ లకావత్ మానస సుభాష్ సర్పంచులు ఎంపిటిసిలతో కలిసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించిన నేతలు



నవ తెలంగాణ- గజ్వేల్

అందె శ్రీనివాస్ కుటుంబాన్ని ఆదుకుంటామని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి అన్నారు, శనివారం గజ్వేల్ పట్టణంలో గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని వారు సూచించారు. అన్ని విధాల ఆదుకుంటామని చెప్పారు.

మిత్రుని కూతురు పెండ్లికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల పట్టణ కేంద్రానికి చెందిన చొక్కం కృష్ణ మూర్తి గతంలో మృతి చెందాడు. ఆయన కూతురు వివాహం శనివారం జరిగింది. ఈ వివాహానికి కృష్ణ మూర్తి తో కలిసి చదువుకున్న 1988-89 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు తాలకొంత వేసుకొని 20 వేల91రూపాయల ఆర్థిక సాయాన్ని అందుబాటులో ఉన్న పూర్వ విద్యార్థులు బచ్చు మురళి, మహమ్మద్ రఫత్ ఉమర్, బుట్టి సత్యనారాయణ, కర్రోల్ల నవజీవన్,పసుల నాగరాజు, పచ్చిమడ్ల సత్యనారాయణ కృష్ణ మూర్తి కుటుంబానికి అందజేశారు.



పశుమిత్రలకు కనీస వేతనం నిర్ణయించాలి

సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు దాసరి కళావతి

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

పశు మిత్రులకు కనీస వేతనం నిర్ణయించాలని డిమాండ్ చేస్తూ పశుమిత్ర కార్మికుల రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం సిద్దిపేట కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిచారు. అనంతరం ఏఓ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు దాసరి కళావతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 2500 మంది ఆడపడుచులు గత 8 సంవత్సరాలుగా మూగజీవాలకు ఉచితంగా పశుమిత్ర కార్మికులు వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. వీరికి 8 సంవత్సరాలుగా ఒక్క రూపాయి ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం వెట్టి చాకిరీ చేయించుకుంటున్నదన్నారు. చాలామంది చదువుకున్న పేద మహిళలు. నైపుణ్యం గల వృత్తిని చేపట్టి ఒక్క రూపాయి వేతనం పొందకపోవడం చాలా దుర్మార్గమన్నారు. అందుకని వీరిని సేర్ప్ డిపార్ట్మెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం నిర్ణయం చేయాలని, గుర్తింపు కార్డులు, యూనిఫామ్స్, గ్లోజులు, మెడికల్ కిడ్స్, ప్రయాణ ఖర్చులు, కృత్రిమ గర్భాదరణ శిక్షణ అందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి



ఒక్కరికి ఎలక్ట్రిక్ బైకులు మంజూరు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారం చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పశుమిత్ర వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పి. శారద, జిల్లా కార్యదర్శి లావణ్య, విజయలక్ష్మి లత లావణ్య శ్రీలత రేణుక లక్ష్మి రజిత తదితరులు పాల్గొన్నారు.

కనుల పండువగా ఉమామహేశ్వరుల కళ్యాణం

నవతెలంగాణ-మర్కుక్

రావి చెట్టు హనుమాన్ దేవాలయంలో శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయం ప్రతిష్టా మహోత్సవ వేడుకలు గత మూడురోజుల అంగరంగ వైభవంగా జరిగాయి. శనివారం ఉమామహేశ్వరుల కళ్యాణాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. తిలకించిన పాములపర్తి భక్తజనం శివపార్వతుల పరిణయ మహోత్సవం అత్యంత వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు. ముక్కోటి దేవతల ఆశీస్సులతో వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య భక్తుల నిరాజనాలతో ఆదిదంపతుల కల్యాణ మహోత్సవం అంబరాన్నింటింది. ఈ కల్యాణ మహోత్సవాన్ని ఎమ్మెల్సీ వంటేరు యాదవ రెడ్డి, ఎఫ్డీసీ చైర్మెన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, యువజన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తూంకుంట అంక్షారెడ్డిలు హజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ పాములపర్తి తిర్మల్ రెడ్డి, నాచారం ఆలయ చైర్మన్ హరిపంతులు, బీఆర్ఎస్ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కర్ణాకర్ రెడ్డి,



జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రామచంద్రం యాదవ్, ఎంపీపీ పాండు గౌడ్,వైస్ మంద ఎంపీపీ బాల్ రెడ్డి, ములుగు పీఏసీఏస్ చైర్మన్ బట్టు అంజిరెడ్డి, అత్మ కమిటీ చైర్మన్ గుండా రంగా రెడ్డి, మాజీ ఎంపీటిసి అజేష్ గౌడ్, శ్యామ్ సుందర్ గుప్తా, అర్థం లక్ష్మన్ గుప్తా, బేతి మధుసూదన రెడ్డి, క్రాంతి, తదితరులున్నారు.

పేదల పెళ్లిళ్లకు అండగా యాదగిరి

నవతెలంగాణ-నంగునూరు

పేద ఆడబిడ్డల పెళ్లిళ్లకు అండగా టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి నిలుస్తున్నారని సిద్దిపేట సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ చెలికాని యాదగిరి, గుంటిపల్లి శ్రీనివాస్,యస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు రాగుల కనకయ్య, అనరాజు నాగరాజులు అన్నారు. శనివారం నంగునూరు గ్రామ నిరుపేద కుటుంబానికి చెందిన మద్దెబోయిన నర్సవ్వ- సారయ్యల కూతురు రాజేశ్వరి వివాహానికి టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి స్వంత ఖర్చులతో చేయించిన ఇచ్చిన పుస్తె మట్టెలను అమ్మాయికి అందించారు. అనంతరం విలేకరులతో



మాట్లాడారు. ఇలాంటి పేదలకు తన వంతు సహాయం చేస్తూ పేదలను ఆదుకొని అండగా నిలుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుంటిపల్లి శ్రీనివాస్, తుపాకుల శ్రీనివాస్, రాజమౌళి,మనోహర్, దాసరి కిషన్, అనరాజు నాగరాజు, జంగిటి శ్రీనివాస్, రాగుల కనకయ్య చెలికని యాదగిరి, రాగుల కృష్ణ, బడె సాంబయ్య, పురుషోత్తం వేణు గౌడ్, చింతల రాజు, గోనెపల్లి శివ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దవాగులోకి కాలేశ్వరం జలాలు

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం నాగరాజు పల్లి



గ్రామ చౌటచెరువు నిండి అలుగు ద్వారా పెద్దోళ్ల బంగ్లా కాడి పెద్దవాగు చెక్ డ్యామ్‌లోకి కాలేశ్వరం నీరు చేరుతున్నాయి. ఎండాకాలంలో కాలేశ్వరం నీరు పెద్దవాగులోకి రావడంతో ఇక్కడి పరిసర ప్రాంతాల రైతులు హర్షం వ్యక్తం చేశారు. దీనికి కారణమైన మంత్రి హరీష్ రావు నంగునూరు గ్రామ రైతుల,ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.నాయకులు జయపాల్ రెడ్డి, మహేందర్ గౌడ్, దుర్గేశం తదితరులు పాల్గొన్నారు.

శివ పంచాయతన సహిత నవగ్రహ ప్రతిష్ట మహోత్సవం

నవతెలంగాణ-నంగునూరు

మండలంలోని ఖానాపూర్ గ్రామంలో నవగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో భాగంగా శనివారం శివపార్వతుల కళ్యాణం, నవగ్రహ ప్రతిష్ట కార్యక్రమం, అన్నదానం, ఓడిబియాలు యంత్ర ప్రతిష్ట విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు జరిగాయి. ముఖ్య అతిథిలుగా మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రాగుల సారయ్య, రాష్ట్ర ఆయిల్ ఫామ్ వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి, నంగునూరు సొసైటీ చైర్మన్ కోల రమేష్ గౌడ్ తదితరులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జనార్ధన్ రెడ్డి, మాణిక్య



రెడ్డి, చంద్రా రెడ్డి, బండి మల్లేశం, బల్ద మల్లేశం, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీశైలం, కృష్ణమూర్తి,పెంబర్తి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి సృజన్ కుమార్

నవతెలగాణ-హుస్నాబాద్ రూరల్

అకాల వర్షాలు, వడగండ్ల వానలతో పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంటలు చేతికి వచ్చే సమయంలో నేలపాలు అయ్యాయని, వెంటనే పంట నష్టం పై క్షేత్రస్థాయిలో వ్యవసాయ శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు సమగ్ర సర్వే చేసి రైతులను ఆదుకోవాలన్నారు. వరి, మొక్కజొన్న, మామిడి ఇతర పంటలు అకాల వర్షాలకు లక్షలాది రూపాయల పంట నష్టం వాటిల్లిందని, వెంటనే రైతులకు భరోసా కల్పించి ఆదుకోవాలని సృజన్ కుమార్ డిమాండ్ చేశారు.



నూతన వధూవరులను ఆశీర్వదించిన ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి



నవతెలంగాణ-హవేలి ఘనపూర్

మండలంలోని సుల్తాన్‌పూర్ గ్రామ సర్పంచ్ రేణుక రమేష్ కుటుంబంలోని కట్రోత్ రాజు, సరోజ వివాహానికి టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కసిరెడ్డి మాణిక్య రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అద్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ రేణుక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శివాలయ వార్షికోత్సవం

నవతెలంగాణ-కొల్చారం

మండల కేంద్రం కొల్చారంలోని శివాలయ వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ, గ్రామస్తుల ఆధ్వర్యంలో ఆలయాన్ని అందంగా ముస్తాబు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీశ్రీశ్రీ మదనానంద సరస్వతి స్వామి హాజరై పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా భక్తులు పెద్ద ఎత్తున హాజరై దత్తాయ నమః అంటూ కీర్తనలతో పాటు ఓం నమశ్శివాయ అర్చన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జూలకంటి సంగమేశ్వర్





(కండక్టర్) రాజిరెడ్డి, చౌరిగారి శ్రీనివాస్, అశోక్ గౌడ్, శివకుమార్ గౌడ్, పాండురంగ చారి, వనమాల అనిల్ కుమార్, వడ్ల ప్రభాకర్, కమ్మరి దశరథ్, సంఘమిత్ర యువజన సంఘం నాయకులు, ఆలయ పూజారి మురళీధర్, గ్రామ ప్రధాన పూజారి, కోలచాల కృష్ణ శర్మ, ప్రశాంత్ పాల్గొన్నారు.